జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
నల్లగొండ- సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
మంగళవారం । 20 । ఫిబ్రవరి । 2024 పేజీలు: 11

# లోక్ సభ సాధారణ ఎన్నికలలో నోడల్ అధికారుల పాత్ర కీలకం

2





# మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నల్లగొండ ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి): ఈ నెల 26వ తేదిన ఉదయం 9 గంటలకు నల్గొండ మహాత్మాగాంధీ యూనివర్సిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్గొండ యువతకు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వానికి చెందిన టాస్క్ మరియు తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్ మెంట్ కౌన్సిల్ సహకారంతో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా పోస్టర్ ను ఇవ్వాల బంజరాహిల్స్ లోని మంత్రుల నివాస సముదాయంలో ఆయన విడుదల చేశారు. అనంతరం మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్గొండ లో ప్రతీ యువతీ, యువకుడికి ఉద్యోగ ఉపాధి కలిగించేలా కృషి చేస్తానని తెలిపారు. అందుకోసం ప్రతీరోజు వివిధ సంస్థలతో సమావేశాలు జరుపుతూ...... నిజమైన సంస్థల్ని గుర్తిస్తున్నామని, వాటిలో ఉన్న ఉద్యోగ ఖాళీలను గుర్తించి జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఏర్పాటు చేయబోయే నల్గొండ స్కిల్ సెంటర్ ద్వారా ఒక్కో సెషన్ లో పదివేల మందికి ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగ కల్పన చేస్తామని మంత్రి కోమటిరెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ సీఈఓ గోనారెడ్డి, టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా, సిఎఫ్ఎమ్సీ సీఈఓ సత్యనారాయణ, ప్లేస్ మెంట్ డైరెక్టర్ ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కూరెళ్ల సేవలకు వెల్లంకి చేరిన రాజభవన్

## రాష్ట్ర గవర్నర్ తమిళి సై సౌందర రాజన్



రామన్నపేట ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి: డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య గ్రంథాలయాలం ద్వారా రాబోయే తరాలకు పుస్తకాలను అందించడం చాలా గొప్ప విషయమని రాష్ట్ర గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ అన్నారు.సోమవారంహారామన్నపేట మండలంలో ని వెల్లంకి గ్రామంలో ఆచార్య కూరెళ్ల గ్రంథాలయ భవనాన్ని రాష్ట్ర గవర్నర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ. చాలా పనులలో ఉన్నా కూడా గ్రంథాలయాన్ని ప్రారంభించాలని వచ్చానని,హామహానుభావుడు ఆచార్య కూరెళ్ల ని కలవడం చాలా సంతోషంగా ఉందని, అందుకు కారణం ఆయన పుస్తక పఠనం కోసం చేస్తున్న పనులని,హాపుస్తకాలు మంచి ప్రపంచాన్ని సృష్టిస్తాయని,హామంచి స్థానం కల్పిస్తాయని,హాఈరోజు వెల్లంకి గ్రామానికి రాజ్ భవనే వచ్చిందని అన్నారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో ఎల్లంకి గ్రామాన్ని, ఆచార్య కూరెళ్ల గ్రంథాలయాన్ని ప్రస్తావించడం పట్ల ప్రధానమంత్రికిహాకృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. యువత పోటీ పరీక్షలకు గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని అన్నారు.హాతెలంగాణ రాష్ట్రంలో వెల్లంకి ఒక ప్రత్యేక స్థానం సంపాదించిందని,హాఆచార్య కూరెళ్ల ప్రతి ఒక్కరికి రోల్ మోడల్ అని, చదవడం కోసం వారు గ్రంథాలయాలకు చేస్తున్న సేవల పట్ల, రాబోయే తరాలకు వారు అందిస్తున్న పుస్తకాల పట్ల వారికి నేను శాల్యూట్ చేస్తున్నానని అన్నారు.

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కునూరు లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ గ్రంథాలయాల పట్ల ఎంతో శ్రద్ధ కనబరుస్తారని, కూరెళ్ల ..మిగతా 2లో

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

అనుబంధ శాఖలు తప్పక పాల్గొనాలి

జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు



2

# నేడు యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ వద్ద రెండోసారి ప్రజాభిప్రాయ సేకరణ

భారీ బందోబస్తుతో ఏర్పాట్లు పూర్తి

2





## కూరెళ్ళ సేవలకు వెల్లంకి చేరిన రాజభవన్

మొదటి పేజీ తరువాయి...

గ్రంధాలయానికి 8500 పుస్తకాలు, 1000 నోటు బుక్కులు అందజేస్తున్నారని తెలిపారు. గ్రంథాలయానికి మంజూరు చేసిన చేసిన 10 లక్షల 63 వేల 470 రూపాయల శాంక్షన్ ప్రొసీడింగ్స్ రాష్ట్ర గవర్నర్ కూరెళ్ల విఠలాచార్యకు అందజేశారు ఈ సందర్భంగా కూర ఎలా కుటుంబ సభ్యులు రాష్ట్ర గవర్నరూను సన్మానించారు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కోనూరు లక్ష్మణ్ ,గవర్నర్ సెక్రెటరీ సురేంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ హనుమంతుని కె జెండ గే, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి వీర రెడ్డి, ఆర్డిఓ శేఖర్ రెడ్డి ,తాసిల్దార్ లాల్, బహదూర్, ఎంపీడీవో యాకూబ్ నాయక్, కవులు, రచయితలు సాహిత్య ప్రియు లు, ప్రజలు ,అధికారులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**అనుబంధ శాఖలు తప్పక పాల్గొనాలి**

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు**

సూర్యాపేట కలెక్టరేట్ ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లాలో మార్చి 3న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ వైద్య,అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ ఏ.వెంకట రెడ్డి తో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని జి.పి.లు,మున్సిపాలిటీలలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.జిల్లాలో 0-5 పిల్లలు 92,965 మంది ఉన్నారని 774 బూత్ లు ఏర్పాటు చేశామని అన్నారు.అన్ని పి.హెచ్.సి.లు,ప్రధాన ఆసుపత్రులలో అలాగే ప్రధాన కూడలులు,బస్ స్టాండ్స్,అంగన్వాడీ కేంద్రాలు,నది పరివాహక ప్రాంతాలలో పల్స్ పోలియో కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.పల్స్ పోలియో రోజున నిరంతర విద్యుత్ ఉండాలని అలాగే అన్ని అనుబంధ శాఖలు,స్వచ్ఛంద సంస్థలతో కలసి కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు సరిపడ సిబ్బందిని,వాహనాలను సమకూర్చుకోవలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు.ఈ సమావేశంలో జెడ్.పి. సి.ఈ.ఓ అప్పారావు,పి.డి. మధుసూదన్ రాజు,డి ఎం హెచ్ ఓ డా.కోటా చలం,డి ఐ ఓ డా.వెంకటరమణ,డి డబ్ల్యు ఓ.వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ వద్ద రెండోసారి ప్రజాభిప్రాయ సేకరణ

**భారీ బందోబస్తుతో ఏర్పాట్లు పూర్తి**



మిర్యాలగూడ,ఫిబ్రవరి 20, (ప్రజాజ్యోతి): రాష్ట్ర మంతటికి వెలుగులు అందిస్తూ, మిగులు విద్యుత్ సాధించే లక్ష్యంతో భారీ వ్యయంతో అత్యంత ప్రతిష్టాత్మకంగా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం పీర్లపాలెం వద్ద నిర్మిస్తున్న యాదాద్రి మెగా ఆల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ వద్ద మంగళవారం రెండోసారి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించేందుకు భారీ బందోబస్తు నడుమ ఏర్పాట్లు పూర్తి చేశారు. 2015లో అప్పటి తెలంగాణ సర్కార్ 29 వేల కోట్ల అంచనా వ్యయంతో 800మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గల 5ప్లాంట్లు మొత్తంగా 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గల యాదాద్రి పవర్ ప్రాజెక్టును ప్రారంభించారు. దీనికోసం అన్ని సౌకర్యాలు మెండుగా ఉన్న దామరచర్ల మండలంలోని వీర్లపాలెం వద్ద 4676 ఎకరాల భూమిని సేకరించారు. ఇందులో 920 ఎకరాల రిజర్వ్ ఫారెస్ట్, 550 ఎకరాల అటవీ భూమి, 276 ఎకరాల పట్టా భూములు కాగా మిగిలినవి ప్రభుత్వ భూములుగా ఉన్నాయి. దాదాపుగా నష్టపరిహారం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి కింద నిర్వాసితులకు అందజేశారు. అటవీ భూములు సాగు చేసుకుంటున్న వారికి కూడా పరిహారం అందజేశారు. ప్రాజెక్టు నిర్మాణంలో వ్యవసాయ భూములతో పాటు కపూర్ తండ, మొదులకుంట తండాలు పూర్తిగా ఖాళీ చేయాల్సిన పరిస్థితి దాపురించడంతో నరసాపురం, శాంతినగర్ మధ్యలో పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. అయినప్పటికీ ఇంకా కొందరు తమకు పూర్తి పరిహారం అందలేదంటూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. గతంలో




ప్రజాభిప్రాయ సేకరణలో ప్లాంట్ నిర్మాణానికి కేంద్ర పర్యావరణ శాఖ ఆమోదముద్ర వేశారు. 2021 నాటికి ప్లాంటులో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించేందుకు పనులు చేపట్టినప్పటికీ, రా మెటీరియల్ కొరత, కరోనా ఇబ్బందుల వలన ప్లాంటు నిర్మాణం ఆలస్యం అవుతూ వచ్చింది దీంతో నిర్మాణ వ్యయం అంతకంతకు పెరుగుతూ 36 వేల కోట్లకు చేరుకుంది. ఇప్పటికే 800 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం గల రెండు ప్లాంట్లు నిర్మాణం పూర్తి కాగా, మరో ప్లాంట్ నిర్మాణం 90శాతం, మరో రెండు ప్లాంట్ల నిర్మాణాలు 70శాతం పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో ముంబైకి చెందిన ఓ స్వచ్ఛంద సంస్థ ప్లాంట్ నిర్మాణం వలన పర్యావరణానికి, వన్యప్రాణులకు ముప్పు ఉందంటూ కేంద్ర పర్యావరణ శాఖకు ఫిర్యాదు చేసింది. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్, నాగార్జునసాగర్ వణ్యప్రాణుల సంరక్షణ కేంద్రం 10 కిలోమీటర్ల వాయుదూరం లోపల ఉన్నట్లు అభ్యంతరాలు తెలిపారు.దీంతో కేంద్ర పర్యావరణ శాఖ గతంలో ఇచ్చిన అనుమతులను రద్దు చేస్తూ తిరిగి మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలంటూ టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ (టి ఓ ఆర్ ) మార్గదర్శకాలు తెలంగాణ జెన్కోకు జారీ చేసింది. దీనిపై జెన్కో అధికారులు జాతీయ హరిత ట్రిబ్యునల్ ను ఆశ్రయించినప్పటికీ ప్రజాభిప్రాయ సేకరణ కే ఎన్ జి టి మొగ్గు చూపడం తో తిరిగి ప్రజాభిప్రాయ సేకరణచేపట్టాల్సిన అవసరం ఏర్పడింది. ప్రస్తుతం తెలంగాణలో ప్రభుత్వాలు మారిపోవడం కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టింది. మొదటి నుండి యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టులో వేల కోట్ల అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ పేర్కొంటూ వస్తుంది. ముఖ్యంగా జిల్లాకు చెందిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తాముధికారంలోకొస్తే వై టి పి ఎస్ ను మూసి వేస్తామంటూ అనేక సందర్భాలలో వ్యాఖ్యానించారు. అయినప్పటికీ దాదాపు 90 శాతం పూర్తయిన వైటిపిఎస్‌ను కొనసాగించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం మొగ్గు చూపుతోందని సమాచారం కాగా నేడు జరిగే ప్రజాభిప్రాయ సేకరణ పై రాష్ట్రవ్యాప్తంగా సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరోవైపు భూ సేకరణ సమయంలో పరిహారంతో పాటు ఇంటికో ఉద్యోగం ఇస్తామంటూ జెన్కో అధికారులు హామీ ఇచ్చారు. దాదాపు పదివేల మందికి ప్రత్యక్షంగా,పరోక్షంగా ఉపాధి లభిస్తుంది అంటూ చెప్పుకుంటూ వచ్చారు. కానీ ఇంతవరకు ఉద్యోగ అవకాశాలు కల్పించకపోగా ఇతర ప్రాంతాల నుండి వందల సంఖ్యలో ఉద్యోగస్తు లను ప్లాంట్‌కు దిగుమతి చేసుకుంటున్నారని తమ పరిస్థితి ఏమిటంటూ వీర్లపాలెం, తాళ్ల వీరప్ప గూడెం, ఇరికిగూడెం, నరసాపురం, శాంతినగర్, పరిసర తండాలకు చెందిన ప్రజలు ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజాభిప్రాయ సేకరణకు ఎలాంటి అడ్డంకులు లేకుండా ఆందోళనకారులను గుర్తించి ముందస్తు అరెస్టులు చేసేందుకు పోలీస్ యంత్రాంగం సిద్ధమవుతున్నట్లు సమాచారం. ప్లాంట్ వద్ద ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా దాదాపు 700 మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సమాచారం. మిర్యాలగూడ డి.ఎస్.పి రాజ శేఖర్ రాజు, వై టి పి ఎస్ డి ఎస్ పి రవీందర్ ఆధ్వర్యంలో బందోబస్తు కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

# సాహితీవేత్తల కృషి ప్రశంసనీయం

**నకిరేకల్ ఎమ్మెల్యేవేముల వీరేశం.**





రామన్నపేట ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి: రామన్నపేట మండల వెల్లంకి గ్రామానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త కూరెళ్ల విఠలాచార్య ఏర్పాటు చేసిన గ్రంథాలయం నూతన భవనం ని ప్రారంభించిన నకిరేకల్ ఎమ్మెల్యేవేముల వీరేశం కూరెళ్ల విఠలాచార్యవృద్ధాప్యంలో సాహిత్య రంగంతో పాటు సామాజిక రంగానికి సేవ చేయటం గర్వించదగ్గ విషయమన్నారు అక్షర జ్ఞానం పెంపొందించాలనే లక్ష్యంతో సోంత ఇంటినే గ్రంథాలయం గా మార్చడం ప్రశంసనీయం అన్నారు దేశ అత్యున్నత పురస్కారం పద్మ శ్రీ లభించడం చాలా అభినందనీయం అన్ని అన్నారు.

# లోక్‌సభ సాధారణ ఎన్నికలలో నోడల్ అధికారుల పాత్ర కీలకం

**నోడల్ అధికారులందరు బాధ్యతలను, వారి పాత్రను తెలుసుకొని ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలి**

**జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి**



నల్లగొండ పిబ్రవరి 19(ప్రజాజ్యోతి): రానున్న లోక్ సభ సాధారణ ఎన్నికలలో నోడల్ అధికారుల పాత్ర ముఖ్యమని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. నోడల్ అధికారులందరు వారి బాధ్యతలను, వారి పాత్రను తెలుసుకొని ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని తెలిపారు. సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికలకు నియమించబడిన నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సుమారు 20 మంది జిల్లా అధికారులను నోడల్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు. సీనియర్ సిటీజన్లు, ట్రాన్స్ జెండర్లు, దివ్యంగ ఓటర్ల హెూమ్ వోటింగ్ విధానం ఓటు హక్కు, ఓటు ప్రాధాన్యత పై డిగ్రీ కళాశాలలు, ఉన్నత విద్య సంస్థలలో అవగాహన కార్యక్రమాల నిర్వహన, మాడల్ పోలింగ్ కేంద్రాలను మంచి డిజైన్లతో రూపందించడం, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు, సి -విజిల్, ఫిర్యాదుల స్వీకరణ, పోస్టల్ బ్యాలెట్,పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు తదితర అంశాలపై నియమించబడిన నోడల్ అధికారులు వారి విధులు జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, అదనపు ఎస్ పి రాములు నాయక్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కోటేశ్వర రావు, జెడ్ పి సి ఈ ఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, నోడల్ అధికారులు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# సర్వేల్ గ్రామంలో... జాతర

**రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభించిన ఎంపీపీ గుత్తా ఉమాదేవి**

**ముఖ్యఅతిథిగా రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు**



సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 19, (ప్రజాజ్యోతి) : రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించడం పట్ల రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెండి రాజు ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డిలు నిర్వాహకులను అభినందించారు. సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి 91వ వార్షిక బ్రహ్మోత్సవాలు, జాతరల సందర్భంగా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను ఏర్పాటు చేశారు. సోమవారం ఈ కబడ్డీ పోటీలను రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ముఖ్య అతిథిగా పాల్గొనగా, ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాతర సందర్భంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను నిర్వహించడం పట్ల అభినందించారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు వీరమల్ల భానుమతి వెంకటేశం, దేవాలయ కమిటీ చైర్మన్ గుత్తా శేఖర్ రెడ్డి, ఎంపీటీసీలు ఈసం యాదయ్య, నర్రి పావని నరసింహ, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ , కారోబార్ ఈశ్వర్ , కాంగ్రెస్ నాయకులు ముద్దంగుల నరసింహ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సతీష్, సర్వేల గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ షబ్బీర్ అలీ, సర్వేలు మాజీ సర్పంచ్ మానుపాటి సతీష్ కుమార్, నాయకులు జెక్కిడి చంద్రారెడ్డి, బోయ నరసింహ, గాదరి శంకరయ్య, ఎల్లంకి చంద్రయ్య గౌడ్, చిలక రాజు రాజు, ఎల్లంకి సాయి, కొండల లింగస్వామి, ఆజాస్, వడ్డేపల్లి రాజు, నందగిరి జగత్ కుమార్, కబడ్డీ క్రీడాకారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నూతన తహశీల్దార్‌గా ధృవకుమర్ బాధ్యతలు స్వీకరణ



చిలుకూరు ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి): చిలుకూరు మండల నూతన తహశీల్దారు గా బాధ్యతలు ధ్రువకుమర్ సోమవారం కార్యాలయం బాధ్యతలు స్వీకరించారు. జనగాం జిల్లాలో తహశీల్దారు గా పని చేసి బదిలీల్లో చిలుకూరు మండలంకు వచ్చినట్లుగా ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రెవిన్యూ సమస్యలు ఉంటే నిబంధనల మేరకు పరిష్కారం చేస్తామని అన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన ఎమ్మెల్యే బాలు నాయక్



చింతపల్లి ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి): చింతపల్లి మండలంలోని పలు గ్రామాల్లో కోట్లాది నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు సోమవారం దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రారంభించారు. అలాగే గ్రామాల్లో సీసీ రోడ్లతో పాటు డ్రైనేజీ నిర్మాణ వస్తువులకు శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరం చేయాలని అధికారులకు సూసించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపీపీ భవాని పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, మాజీ సర్పంచ్ నర్సింహ రెడ్డి, ఎరుకల వెంకటయ్య గౌడ్, పాలగోని వినోద్ గౌడ్, దొంతం సంజీవ రెడ్డి, మాజీ సర్పంచ్ ముచ్చర్ల గిరి, దొంతం వెంకట నర్సింహ రెడ్డి, మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, దాసరి శ్రీను, మాజీ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## పలు శుభకార్యాలలో పాల్గొన్న కొండమల్లేపల్లి మండల ఎంపీపీదూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి

కొండ మల్లేపల్లి ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి): పలు శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను, చిన్నారులను ఆశీర్వదించిన కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమన్ రెడ్డి, ఎంపీటీసీ రామవత్ జగన్ నాయక్, కొండ మల్లేపల్లి ఉప సర్పంచ్ గంధం సురేష్ , ఎన్.స్.యు రాష్ట్ర నాయకులు ఎండి ఖదీర్, తోటపల్లి కిరణ్, రామవత్ భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## మిర్యాలగూడ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవిఐ)గా వీరాస్వామి



మిర్యాలగూడ, ఫిబ్రవరి 19, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా లాల్ కోట వీరస్వామి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ గతంలో పనిచేసిన అధికారులు బదిలీ పై వెళ్లడంతో నారాయణపేట్ జిల్లా ఆర్టీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వీరస్వామి బదిలీపై మిర్యాలగూడ వచ్చారు. వీరస్వామి ది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కల్వకుర్తి మండలం కుర మొద్ద గ్రామం కాగా 2012లో ఉద్యోగంలో చేరారు. ఉమ్మడి మహబూబ్ నగర్ తో పాటు రంగారెడ్డి తదితర జిల్లాలలో విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన యజమానులు కచ్చితంగా రోడ్డు నిబంధనలు పాటించాలని, ముఖ్యంగా గూడ్స్ వాహనదారులు ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రభుత్వానికి పన్ను చెల్లించాలన్నారు. భద్రతాపరమైన రేడియం స్టిక్కర్లు వేయించడంతోపాటు, ఫిట్నెస్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్, ట్యాక్స్ కు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు కచ్చితంగా వాహనంతో పాటు ఉండాలన్నారు. లైసెన్స్ కలిగిన డ్రైవర్లకు మాత్రమే వాహనాలను అప్పగించాలన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా లైసెన్స్ తో పాటు హెల్మెట్ ను కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వీరస్వామికి సిబ్బంది సాధనంగా స్వాగతం పలికి అభినందించారు.

## ప్రాచీన శివాలయం బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 19, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ప్రాచీన శివాలయం 21వ బ్రహ్మోత్సవాలు, శివరాత్రి ఉత్సవాలు, జాతర పోస్టర్ ను సోమవారం ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. మార్చి 6 వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నాలుగు రోజులపాటు శివరాత్రి ఉత్సవాలు, బ్రహ్మోత్సవాలు, జాతర కార్యక్రమాలు బ్రహ్మాండంగా జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు పాలకూర యాదయ్య గౌడ్, గౌరవాధ్యక్షుడు పాలకుర్ల గిరి గౌడ్, వీరమల్ల కేశవులు, సూరపల్లి జవహర్ ,వెంకటేష్, ఏపూరి సతీష్ ,ముద్దంగుల నరసింహ, ఉప్పల నాగరాజు, రాచకొండ రమేష్, బాలకృష్ణ, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యాశాఖ కార్యదర్శి కోదాడలో ఆకస్మిక తనిఖీలు

కోదాడ టౌన్ ఫిబ్రవరి 19 ప్రజాజ్యోతి: రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శిబుర్ర వెంకటేశం, ఆర్.జేడీ విజయలక్ష్మి కోదాడ బాలుర ,బాలికల ఉన్నత పాఠశాలతో పాటు కోదాడ కేఆర్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా పాఠశాల లో ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు రిజిస్టర్ లు ,రికార్డు లు పరిశీలించారు. మధ్యాహ్న భోజనం పరిశీలించారు. పదవ తరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. పాఠశాలల నిర్వాహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోదాడ ఎంఇఓ సలీం షరీఫ్ రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శిబుర్ర వెంకటేశంను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయ న వెంట సూర్యాపేట డీఈవో కెఅశోక్, నల్గొండ డీఈవో బిక్షపతి, ఎంఇఓ సలీం షరీఫ్, హెచ్. ఎమ్ సలీమా పాల్గొన్నారు.



# హాస్టల్ విద్యార్థుల మేస్ చార్జీలు, పెండింగ్ ఫీజు బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

**తిరుమలగిరి అశోక్**



మిర్యాలగూడ, ఫిబ్రవరి 19, (ప్రజాజ్యోతి): రాష్ట్రంలో హాస్టల్ విద్యార్థుల మేస్ చార్జీలను తక్షణమే విడుదల చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ డిమాండ్ చేశారు.సోమవారం మిర్యాలగూడలో ఏర్పాటుచేసిన బీసీ యువజన సంఘం సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులు పెట్టిందని,హాస్టల్ విద్యార్థులకు మేస్ చార్జీలు పెంచుతామని చెప్పి హామీ ఇచ్చినిలబెట్టుకోలేని పరిస్థితి ఉందన్నారు. గత కొంతకాలంగా హాస్టల్ విద్యార్థులకు మేస్ చార్జీలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు చాలీచాలని భోజనంతో కడుపు నింపుకునే పరిస్థితి ఏర్పడ్డది నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వమైన పేద విద్యార్థుల పక్షాన ఆలోచన చేసి గత పెండింగ్ బకాయిలను విడుదల చేసి పెరిగిన ధరల ప్రకారం విద్యార్థులకు మిస్ చార్జీలు పెంచాలని ఆయన అన్నారు అంతేకాక స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడి ఎంతో మంది పేద విద్యార్థులు విద్యని అభ్యసించే వాళ్ళు గత కొంతకాలంగా కళాశాల విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయకపోవడంతో చాలామంది పేద విద్యార్థులు చదువులకు దూరమైన పరిస్థితి ఏర్పడదని ఆయన అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ ఫీజు బకాయిలను అలాగే హాస్టల్ విద్యార్థుల మేస్ చార్జీలను తక్షణమే విడుదల చేయాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమంలో పోలగాని వెంకటేష్ గౌడ్, ఆర్లపూడి శ్రీనివాస్, చిలకల మురళి యాదవ్, రాయించు నరసింహ, నరేష్, గంగాధర్, రాము గౌడ్ , శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## బీసీ కుల గణన పట్ల హర్షం

**బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బొల్లేపల్లి లక్ష్మణ్**

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 19, (ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల గణన చేపట్టడం పట్ల నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వీరమల్ల కార్తీక్ గౌడ్, సంస్థాన్ నారాయణపురం మండల అధ్యక్షుడు బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్ లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్లకు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ కులగలను చేయడానికి అసెంబ్లీలో తీర్మానం చేయడం చారిత్రాత్మక ఘట్టమన్నారు. ఈ జనాభా లెక్కలతో బీసీలకు రాజ్యాధికారంలో సీట్లు పెరుగుతాయని, సంక్షేమ పథకాలు అందుతాయని కొనియాడారు.

## కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ

**ఎంఏ ఖయ్యూమ్**

చౌటుప్పల్, ఫిబ్రవరి19( ప్రజా జ్యోతి ) కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని రాజీవ్ స్మారక ఫౌండేషన్ కార్యదర్శి ఎంఏ.ఖయ్యూమ్ అన్నారు.స్వాముల వారి లింగోటం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జెల్ల సూర్యనారాయణ అనారోగ్యనికి గురైన్నారు.రాజీవ్ స్మారక ఫౌండేషన్ చైర్మన్ రావుల మాధవరెడ్డి సహకారంతో రూ.15 వేలను రాజీవ్ స్మారక ఫౌండేషన్ కార్యదర్శి ఎంఏ.ఖయ్యూమ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నల్ల నరసింహ లు సోమవారం జెల్ల సూర్యనారాయణ అందజేశారు.ఈ కార్యక్రమం లో వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య,సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్,గంగాపురం గంగాధర్,కుర్నాల వెంకటేష్,చేవెళ్ల శివకృష్ణ,ఎర్ర విక్రమ్,



ఢిల్లీ నాగరాజు రెడ్డి,కందగట్ల చరణ్,తుడిమిళ్ల సత్యనారాయణ,దేవరకొండ శ్రీకాంత్,చొప్పరి జనర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి**

హుజూర్ నగర్ ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి): మహిళలు స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లీ అర్చన రవి అన్నారు. పట్టణం లోని సాయిబాబా థియేటర్ రోడ్ లో నూతనంగా ప్రారంభించిన వర్షిని లేడీస్ ఫ్యాన్సీ ఎంపోరియం ను సోమవారం మున్సిపల్ చైర్మన్ రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వయంఉపాధి అవకాశాలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు జిల్లా మైనారిటీ కాంగ్రెస్ సెల్ అధ్యక్షులు ఎండి నిజాముద్దీన్ లింగగిరి ఎంపీటీసీ వల్లభనేని విజయలక్ష్మి ఇంజమూరి రాణమ్మ తదితరులు పాల్గొన్నారు



## పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

**జిల్లా కలెక్టర్ వెంకట్రావు**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):పదో తరగతి లో ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకట్రావు విద్యా శాఖ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 10వ తరగతి పరీక్షల నిర్వహణపై కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ ఏ.వెంకటరెడ్డి తో కలసి పాల్గొన్నారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి నెల 18 నుండి ఏప్రిల్ నెల 2 వరకు జరిగే పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.జిల్లాలో మొత్తం 67 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.జిల్లాలో 345 ఉన్నత పాఠశాలలో ఉన్న రెగ్యులర్ విద్యార్థులు 11946 మంది అలాగే ప్రైవేట్ విద్యార్థులు 187 మంది మొత్తం 12133 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు.జిల్లాలో 25 జోన్లు గా విభజిస్తూ నలుగురు ఫ్లయింగ్ స్కాడ్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.అన్ని పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్,త్రాగునీరు,పారిశుద్యం,మెడికల్ శిబిరాలు,ఆర్.టి.సి. బస్ సౌకర్యాలు




కల్పించాలని అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు.పరీక్షలు నిర్వహించే రోజుల్లో 144 సెక్షన్ అమలు తప్పక ఉండాలని,కేంద్రాల దగ్గరలో ఉన్న జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని సూచించారు.అన్ని కేంద్రాల్లో మండల స్థాయి అధికారులు ఏర్పాట్లపై ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు.ఏ ఒక్క కేంద్రంలో సెల్ ఫోన్ అనుమతించవద్దని అలాగే పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో సులువైన విదంగా అర్థమైయ్యే రీతిలో విద్యాబోధన అందించాలని సూచించారు.విద్యార్థులకు ప్రత్యేక తరగతులను ప్రణాళిక బద్దంగా నిర్వహించాలని,విద్యలో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని విద్యార్థులను స్థాయి వారీగా అలాగే గ్రూపులుగా విభజించి వారిపై ప్రత్యేక శ్రద్ధను చూపాలని సూచించారు.విద్యార్థులకు మానసిక వికాస తరగతులను నిర్వహించి వారిలో పరీక్షల పట్ల ఉన్న భయాందోళన తొలగించాలని అన్నారు.తరచుగా తల్లిదండ్రుల సమావేశాలను నిర్వహించి వారికి తగిన సూచనలు చేసి విద్యార్థులు ఇంటి వద్ద కూడా చదువుకునే సౌకర్యాన్ని కల్పించాలని సూచించారు.పరీక్షలను సజావుగా నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్బంగా కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో సి.ఈ.ఓ అప్పారావు,డిఆర్డీఓ మధుసూదన్ రాజు,విద్య శాఖ పర్యవేక్షకులు శీనయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

**ప్రజావాణిలో అధికారులు తప్పక పాల్గొనాలి.**

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు.**



సూర్యాపేట కలెక్టరేట్ ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో జిల్లా,మండల స్థాయి అధికారులు ఆయా చోట పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి ఆదనవు కలెక్టర్ ఏ.వెంకటరెడ్డి తో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా,మండల స్థాయి అధికారులు ఆయా చోట తప్పక పాల్గొనాలని సూచించారు.వర్ష భావ పరిస్థితులు వలన వచ్చే వేసవి దృష్ట్యా గ్రామీణ,పట్టణ ప్రాంతాలలో ఎక్కడ కూడా త్రాగునీరు సమస్య ఉత్పన్నం కాకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో విద్యుత్ దుబారా కాకుండా అలాగే జిపిలలో స్ట్రీట్ లైట్స్ టైమింగ్ ప్రకారం వాడకం ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.రాష్ట్ర స్థాయి ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలకు అందిన 319 దరఖాస్తులలో 215 పరిష్కరించడం జరిగిందని అలాగే 104 దరఖాస్తులు పరిష్కార దశలో ఉన్నాయని తెలిపారు.పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు,సిబ్బంది డేటా ఎంట్రీ త్వరితిగతిన పూర్తి చేయాలని ఇంకా అందించని అధికారులు సత్వరమే అందించాలని సూచించారు.అదేవిదంగా అన్ని శాఖల నుండి ఈ..ఆఫీస్ ద్వారా ఫైల్స్ రావాలని,బదిలీలపై వచ్చిన అధికారులు అవగాహన పొందాలని అన్నారు.ప్రజావాణిలో భూ సమస్యలకు సంబంధించిన అర్జీలు 24 అలాగే ఇతర శాఖలకు సంబంధించి 37 మొత్తం 51 అర్జీలు అందాయని కలెక్టర్ తెలిపారు.జిల్లా,మండల అభివృద్ధి ప్రణాళికలు ప్రతిపాదనలు ద్వారా పనులు చేపట్టాలని,వేసవి దృష్ట్యా గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో నీటి ఎద్దడి రాకుండా పక్కా ప్రణాళికతో నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు.మండల స్థాయిలో విశ్వకర్మ దరఖాస్తులను త్వరిత గతిన పరిశీలన చేయాలని సూచించారు.ఈ సమావేశంలో సి.ఈ. ఓ అప్పారావు, పి.డి. మధుసూదన్ రాజు,డి.ఎఫ్.ఓ సతీష్ కుమార్,డి.ఎస్.ఓ మోహన్ బాబు,డిటీడీఓ శంకర్,డి ఎం హెచ్ ఓ డాక్టర్ కోటచలం,ఎఫ్.డి.ఓ రూపేందర్ సింగ్,ఏ.ఓ సుదర్శన్ రెడ్డి,జిల్లా అధికారులు,సిబ్బంది,అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియెట్ పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలి

**అన్ని కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ వెంకట్రావు**




సూర్యాపేట కలెక్టరేట్ ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి): జిల్లాలో ఇంటర్మీడియెట్ పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వెంకట్రావు విద్యా శాఖ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్మీడియెట్ పరీక్షల నిర్వహణపై కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ ఏ.వెంకటరెడ్డి తో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 28 నుండి నుండి మార్చి నెల 19 వరకు జరిగే పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.జిల్లాలో 77 కాలేజీల్లో ఉన్న 16602 మంది విద్యార్థులు ఏర్పాటు చేసిన 32 పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు.అదేవిదంగా పరీక్ష కేంద్రాలను 9 జోన్లు గా విభజిస్తూ,ఇద్దరు ఫ్లయింగ్ స్కాడ్స్,3 టీంలు సిట్టింగ్ స్కాడ్స్,850 మంది ఇన్విజిలేటర్ లను నియమించడం జరిగిందని ప్రతి రోజు 9.00 నుండి మధ్యాహ్నం 12 వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.అన్ని పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్,త్రాగునీరు,పారిశుద్యం,మెడికల్ శిబిరాలు,ఆర్.టి.సి. బస్ సౌకర్యాలు కల్పించాలని అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు.పరీక్షలు నిర్వహించే రోజుల్లో 144 సెక్షన్ అమలు తప్పక ఉండాలని,కేంద్రాల దగ్గరలో ఉన్న జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని సూచించారు.ఏ ఒక్క కేంద్రంలో సెల్ ఫోన్ అనుమతించవద్దని అలాగే పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులకు ప్రత్యేక తరగతులను ప్రణాళిక బద్దంగా నిర్వహించాలని,విద్యలో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు మానసిక వికాస తరగతులను నిర్వహించి వారిలో పరీక్షల పట్ల ఉన్న భయాందోళన తొలగించాలని అన్నారు.పరీక్షలను సజావుగా నిర్వహించి నూరు శాతం ఉత్తీర్ణతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో సి.ఈ.ఓ అప్పారావు,డిఆర్డీఓ మధుసూదన్ రాజు, ఇంటర్మీ డియెట్ డి.ఈ. సి సభ్యులు జి.లక్ష్మయ్య, కె.శ్రీధర్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఎన్నికల సిబ్బందికి శిక్షణలు ఇవ్వాలి

**రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలి**

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

సూర్యాపేట కలెక్టరేట్ ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్,ఇతర ఉన్నతాధికారులతో కలసి హైదరాబాద్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారులు,అదనపు కలెక్టర్ లతో సమావేశమయ్యారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గాల వారీగా పోలింగ్ కేంద్రాల వివరాలు అలాగే

బిఎల్వో లు ఎప్పటికప్పుడు ఓటరు నమోదు పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.నియోజక వర్గాల వారీగా పెండింగ్ లో ఉన్న 6,7,8 ఫారాలను పూర్తి చేయాలన్నారు.ట్రాన్స్ జెండర్,మహిళలు,18-19 ఏళ్ల ఓటర్ల నమోదు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని అన్నారు.ప్రతి వారం పొలిటికల్ పార్టీ సమావేశాలను ఏర్పాటు చేయాలని సూచించారు.స్వీప్ కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.ఓటర్ల జాబితాలోని డూప్లికేట్ ఓటర్లను తొలగించాలని అలాగే ప్రతి రోజు ఓటర్ల జాబితాపై రిపోర్ట్ పొందుపరచాలని ఈ సందర్భంగా సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ మాట్లాడుతూ మాట్లాడుతూ జిల్లాలో ఎపిక్ కార్డులు 120436 అప్ లోడ్ కాగా ఇప్పటివరకు 120301 కార్డులు పంపిణీ జరుగుతున్నదని,ఎన్నికల నిర్వహణ ఏర్పాటుకు సిబ్బందిని సిద్ధం చేస్తున్నామని అలాగే తుది జాబితా తర్వాత వచ్చిన ఫామ్ 6,7,8 లు మొత్తం 20980 అందాయని త్వరగా పరిశీలన చేస్తున్నామని తెలిపారు.స్వీప్ కార్యక్రమాల పై ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్లు అలాగే సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఏ.వెంకట్ రెడ్డి,ఆర్.డి.ఓ లు కోదాడ సూర్యనారాయణ,సూర్యాపేట కృష్ణయ్య,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు,ఆయా నియోజక వర్గాల తహశీల్దార్లు,డి.టి.లు తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తిలో జరిగే బిజెపి యాత్రను విజయవంతం చేయండి

తుంగతుర్తి ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):: ఈనెల 21న తుంగతుర్తి నియోజకవర్గంలో జరిగే బిజెపి యాత్ర లో బిజెపి పార్టీ శ్రేణులు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. ఈ మేరకు యాత్రకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. బిజెపి భాగ్యలక్ష్మి క్లస్టర్ యాత్ర ఈనెల 20వ తారీకు యాదగిరిగుట్ట లో ప్రారంభం అయి 21వ తారీకు మోత్కూర్ లో తుంగతుర్తి నియోజకవర్గం లో ప్రవేశిస్తుందని అన్నారు. మోత్కూర్ లో మధ్యాహ్న భోజన విరామం అనంతరం నియోజకవర్గం లో యాత్ర ప్రారంభం అవుతుంది అని ఇట్టియాత్ర తిరమలగిరిలో కార్నర్ మీటింగ్ నిర్వహించిన అనంతరం నాగారం మీదుగా తుంగతుర్తి జాజిరెడ్డిగూడెం వరకు యాత్ర సాగుతూ శాలిగౌరారం వద్ద ముగుస్తుందని అన్నారు .

ఈ యాత్ర లో కేంద్ర మంత్రి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఈటెల రాజేందర్ . సంకినేని వెంకటేశ్వరరావు పాల్గొంటారని అన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో ఈ యాత్రలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ ఉప్పుల లింగయ్య అంబటి రమేష్ పెండెం యాదగిరి . మహేష్ . రఫీక్ తదితరులు పాల్గొన్నారు



# పొంచివున్న త్రాగునీటి సమస్య

**అడుగు అంటుతున్న చెరువులు కుంటలు**

**ఆందోళనలో మండల ప్రజలు**

**నిద్రావస్థలో అధికారులు**



మఠంపల్లి ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి: సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలో కృష్ణానది చెంతనే ఉన్న మండలంలోని త్రాగునీటికి ప్రజలు ఫిబ్రవరి మాసం నుండి ఎండ తీవ్రంగా ఉండడంతో ప్రజలు త్రాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మండలంలోని 29 గ్రామపంచాయతీలలో మిషన్ భగీరథ నీళ్లు కొన్ని గ్రామాలకు మాత్రమే పరిమితం కావడం,ప్రత్యేక అధికారులు,గ్రామపంచాయతీ కార్యదర్శులు త్రాగునీటి సమస్యపై దృష్టి సారించకపోవడంతో ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని ఇప్పటినుండి ఎదుర్కొంటున్నారు.చెరువులు కుంటలు అడుగంటడంతో బోర్లు బావులు కూడా ఎండిపోయే లక్షణాలు కనిపిస్తున్నాయి.కానీ అధికారులు ప్రజాప్రతినిధులు సమీక్ష సమావేశాలకు పత్రిక ప్రకటనలకు ఇచ్చే ప్రాధాన్యత గ్రామంలో నెలకొన్న త్రాగునీటి సమస్యలపై దృష్టి సారించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ప్రజాప్రతినిధులు ఉన్నత అధికారులు స్పందించి కృష్ణా నదిపై నిర్మించిన లిఫ్టుల ద్వారా గ్రామంలో ఉన్న చెరువులు కుంటలను నింపి వేసవికాలంలో త్రాగునీటి ఎద్దడిని నివారించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## నేడే తుంగతుర్తిలో జరిగే టియుడబ్ల్యూజే-ఐ జే యు జిల్లా సర్వసభ్య సమావేశాలను జయప్రదం చేయండి



తుంగతుర్తి ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి): నేడే తుంగతుర్తి మండల కేంద్రంలో సిరి ఫంక్షన్ హాల్లో నిర్వహించే టీయూడబ్ల్యూజే-ఐజేయు జిల్లా సర్వసభ్య సమావేశాలను జయప్రదం చేసేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు తరలిరావాలని టీయూడబ్ల్యూజే-ఐజేయు . రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు. జిల్లా కార్యదర్శి. బంటు కృష్ణ కోరారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. అలాగే టి యు డబ్ల్యూ జే-ఐజేయు రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ జాతీయ నాయకులు కొంజేటి సత్యనారాయణ తో పాటు స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు. మాజీ మంత్రులు రామిరెడ్డి దామోదర్ రెడ్డి. జగదీశ్వర్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. సమావేశంలో ప్రస్తుతం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కావున జిల్లా జర్నలిస్టులు అత్యధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శంకరమంచి రవీందర్ శర్మ మండల శాఖ జర్నలిస్టులు వర్ధిల్లు వీరమల్లు. పూసపెల్లి యాదగిరి. కోదాటి విక్రమ్. . లింగమూర్తి. భూపతి సైదులు. ఎండి నజీర్ తదితరులు పాల్గొన్నారు

# ఇమాంపేట మోడల్ పాఠశాలలో విద్యార్థుల మరణాలు

**సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి.**
**ప్రజా సంఘాల నాయకుల డిమాండ్.**




సూర్యాపేట జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లాలోని ఇమాంపేట మోడల్ పాఠశాలలో విద్యార్థుల మరణాలపై సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపించాలని సామాజిక,ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రంసమర్పించారు.ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు తలమల్ల హస్సేన్,కోట గోపి,బోడ శ్రీరాములు మాట్లాడుతూ గత 20 రోజుల వ్యవధిలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నలుగురు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం బాధా కరమన్నారు.వసతి గృహాలలో ఉంటున్న విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు.ప్రతి వసతి గృహంలో సైక్రియాటిక్ డాక్టర్ తో కౌన్సిల్ నిర్వహించి జిల్లా కలెక్టర్ స్వయంగా వసతి గృహాన్ని సందర్శించి వివరాలు సేకరించాలని కోరారు.వసతి గృహంలో ప్రతినెల లీగల్ ఎయిడ్ న్యాయ సేవా సంస్థ న్యాయమూర్తిలచే న్యాయ విజ్ఞాన సెమినార్ నిర్వహించా లని కోరారు.విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.మృతి చెందిన ప్రతి విద్యార్థిని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం తో పాటు కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాలమహానాడు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బోయిల అఖిల్,లంబాడి హక్కుల జిల్లా అధ్యక్షులు నాగేందర్ నాయక్,ఎం ఆర్ పి ఎస్ ఉద్యోగుల సంఘ నాయకులు వల్లపట్ల దయానంద్,మాల న్యాయవాదుల సంఘము జిల్లా అధ్యక్షులు ఏడింద్ల అశోక్,బీఎస్పీ పార్టీ నాయకులు మామిడి స్టాలిన్,వెంపటి నాగమణి,సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు అనుములపురి రామకృష్ణ,మల్లేష్,ఎడ్ల కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు.

## సర్వమత ప్రార్థనలతో నూతన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భువనగిరి,ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణం లో క్యాంపు కార్యాలయంలో సర్వ మత ప్రార్థన లు నిర్వహించి కార్యాలయాన్ని ప్రారంభించిన భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి నుండి భువనగిరి నియోజకవర్గం ప్రజలకు క్యాంపు కార్యాలయం లో అందుబాటులో ఉంటానని, ప్రజలందరు తమ అర్జీలను నేరుగా తన వద్ద తీసుకొని రావాలని,సాధ్యమైనంత సమస్యలను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే తో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## చింత మంజుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేత

**బసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

నార్కట్ పల్లి ఫిబ్రవరి 19( ప్రజా జ్యోతి) అకాల మరణంతో మృతి చెందిన నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండలం తొండలవాయి గ్రామానికి చెందిన చింత



మంజుల కుటుంబ సభ్యులను బసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దంతూరి చంద్రయ్య, చింత సైదులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని అధికారులు

**తాన ఇష్టానుసారంగా సెలవులు...**
**ఎంపీడీఓ కార్యాలయంలో**
**సుపర్డెంట్,సీనియర్ అసిస్టెంట్ ఇష్టానుసారం....**






మోతె ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి): అధికారులు సమయ పాలన పాటించకుండా ఇస్తానుసారంగా వ్యవహరిస్తున్న సంఘటన మోతె మండలంలో ఎంపీడీఓ కార్యాలయంలో జరుగుతుంది.వివరాల్లోకి వెళ్లగా గతంలో ఇన్చార్జి ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన సూపరెంటెంట్, సీనియర్ అసిస్టెంట్లు ఉదయం పదకొండు గంటల వరకు కార్యాలయానికి రారు. సాయంత్రం నాలుగు గంటలకే వెళ్లిపోతున్నారు. అని పలువురు చర్చించుకుంటున్నారు. స్థానిక ఎంపిడిఓ కి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా, అనుమతి లేకుండా, ఇష్టారాజ్యంగా సెలవలు తీసుకుంటారు.ఆ ధైర్యంతో ఇప్పుడున్న ఎంపిడిఓ నిబంధనలు బేఖాతర్ చేస్తారు. తక్షణమే ఇట్టి నిర్లక్ష్యపు అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు..

ఎంపిడిఓ వివరణ...

4 గంటలకే సుపెర్డెంట్, సీనియర్ అసిస్టెంట్ అధికారులు కార్యాలయం నుండి పోవడం పై ప్రజా జ్యోతి రిపోర్టర్ గురిజాల వెంకన్న ఎంపీడీఓని అడగగా నాకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదు.నేను కూడా వారికి ఎటువంటి అనుమతి ఇవ్వలేదని బదులు సమాధానం ఇచ్చారు.



## ప్రజావాణి ద్వారా స్వీకరించిన అర్జీలను జాప్యం లేకుండా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి**

నల్లగొండ పిబ్రవరి 19(ప్రజాజ్యోతి): ప్రజావాణి ద్వారా స్వీకరించిన అర్జీలను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి వారి సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు అర్జీదారులు సమర్పించిన అర్జీల పై జిల్లా కలెక్టర్ ఆయా శాఖల అధికారులను తన వద్దకు పిలిపించుకొని వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొన్నారు. అలాగే మరి కొన్ని అర్జి ల పరిష్కారానికి పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా అధికారులు హాజరై ప్రజలవద్దనుండి అర్జీలను స్వీకరించారు.

## చత్రపతి శివాజీ పోరాట పటిమ స్ఫూర్తిదాయకం

**ఎమ్మెల్యే బిఎల్ఆర్**
**హిందూ వాహిని ఆధ్వర్యంలో ఘనంగా**
**శివాజీ జయంతి వేడుకలు**





మిర్యాలగూడ, ఫిబ్రవరి 19, (ప్రజాజ్యోతి): మరాఠా పోరాట యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ పోరాట పటిమ నేటి యువతకు స్ఫూర్తిదాయకమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ )అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో సోమవారం హిందూ వాహిని ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ హైందవ ధర్మాన్ని కాపాడేందుకు మొగలాయిలతో అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు చత్రపతి శివాజీ అన్నారు. ఆయన పోరాట పటిమ నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.హిందూ వాహిని ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో చత్రపతి శివాజీ నిలువెత్తు చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు.ఈ సందర్భంగా చత్రపతి శివాజీ విగ్రహ స్థాపనకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ కృషి చేయాలని హిందూ వాహిని నాయకులు కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడునూకల వేణుగోపాల్ రెడ్డి, గోదాల జానకిరామ్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రేపాల పురుషోత్తం రెడ్డి, ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహక్ బంటు జనార్దన్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు పెద్ద బోయిన వెంకటరమణ,హిందూ వాహిని జిల్లా అధ్యక్షుడు పెద్ద బోయిన రామకృష్ణ,ఉపాధ్యక్షుడు పందిరి మధు, పట్టణ అధ్యక్షుడు మహేష్, ఉపాధ్యక్షుడు రాజేష్, ఉదయ్, రావుల నాగరాజు, అజయ్, పరమేష్, బాలకృష్ణ, జగన్, నరేష్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## స్టడీ సర్కిల్ డైరెక్టర్ పోస్ట్ కు దరఖాస్తుల ఆహ్వానం

సూర్యాపేట కలెక్టరేట్ ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి): జిల్లాలో ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ పోస్ట్ కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి సోమవారం నదక ప్రకటనలో తెలిపారు.2023-24 విద్యాసంస్థలకు గాను సూర్యపేట జిల్లాలో నిరుద్యోగ అభ్యర్థులు పోస్ట్ గ్రాడ్యుయేట్ చదివి ఐదు సంవత్సరాల అడ్మినిస్ట్రేటివ్ అనుభవంతో పాటు ఐదు సంవత్సరాలు కోచింగ్ సెంటర్లలో అధ్యాపకునిగా పనిచేసిన అనుభవం ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 26వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# ఓటరు జాబితాపై వచ్చిన, పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల ఫారాలను పరిశీలించి పరిష్కరించాలి

**హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్**
**థర్డ్ జెండర్, మహిళలు, 18 -19 సంవత్సరాలు వయసు వారి ని ఓటరు నమోదు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి**
**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**
**ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదుపై అప్లోడ్ చేసిన డాక్యుమెంట్ లు సరిగా లేనట్లయితే దరఖాస్తులు తిరస్కరించబడతాయి**
**అడిషనల్ సీఈవో సర్ఫసరాజ్ అహ్మద్**






నల్లగొండ పిబ్రవరి 19(ప్రజాజ్యోతి): ఓటరు జాబితా పై వచ్చిన, పెండింగ్ లో ఉన్న అన్ని రకాల పారాలను పరిశీలించి పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో సోమవారం అయన హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతివారం తప్పనిసరిగా రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించాలని, థర్డ్ జెండర్, మహిళలు, 18 -19 సంవత్సరాలు వయసు వారి ని ఓటరు నమోదు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. అంతే కాక రెండు కిలోమీటర్లకు మించి పోలింగ్ కేంద్రాలు ఉన్నచోట ఆక్సీలరీ పోలింగ్ కేంద్రాల ప్రతిపాదన, పోస్టల్ బ్యాలెట్ ముద్రణ, ఓటరు జాబితాలో చనిపోయిన ఓటర్లు, డబుల్ ఓటర్లను తొలగించడం, ప్రతిరోజు ఓటరు జాబితా పై నివేదిక సమర్పించడం, తదితర అంశాలపై సూచనలు ఇచ్చారు. అడిషనల్ సీఈవో సర్ఫసరాజ్ అహ్మద్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదుపై అప్లోడ్ చేసిన డాక్యుమెంట్ లు సరిగా లేనట్లయితే దరఖాస్తులు తిరస్కరించబడతాయని, ఓటరు నమోదు విషయంలో నిబంధనలను తు. చ తప్పకుండా పాటించాలని అన్నారు. ఎం ఎల్ సి ఓటరు నమోదు ప్రక్రియను జాగ్రత్తగా పారదర్శకంగా నిర్వహించాలని, ఎక్కడైనా డబుల్ అప్లికేషన్లు ఉన్నట్లైతే ముందుగా వచ్చిన దరఖాస్తులు పరిశీలించి తప్పు ఉన్న దానినితీసివేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హరిచందన దాసరి, ఆర్డీవోలు రవి, దామోదర్, శ్రీరాములు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## శాంతి భద్రతల పర్యవేక్షణలో హోంగార్డ్స్ పాత్ర కీలకం

**డిఎస్పి రాజశేఖర్ రాజు**



మిర్యాలగూడ, ఫిబ్రవరి 19, (ప్రజాజ్యోతి): శాంతి భద్రతల పర్యవేక్షణలో పాత్ర కీలకమని మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు అన్నారు.సోమవారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన డి.ఎస్.పి రాజశేఖర్ రాజును హోంగార్డులు ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో అలసత్వం వహించరాదని, శాంతి భద్రతల పర్యవేక్షణలో చురుకైన పాత్ర పోషించాలని కోరారు. హోంగార్డులకు ఎలాంటి సమస్య వచ్చిన నేరుగా తనను కలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోడి రెక్క కిరణ్ కుమార్, యాదగిరి, నాగేందర్, రమణ, అనిల్, సర్దార్, హాజీ బాబా తదితరులు పాల్గొన్నారు.

## పీఎం విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నడిగూడెం, ఫిబ్రవరి 19, ప్రజా జ్యోతి: నడిగూడెం మండలంలో సిఎస్సి కేంద్రం నిర్వాహకులు వి ఎల్ ఈ జలగం శివకృష్ణ మాట్లాడుతూ.. 18రకాల కుల వృత్తుల వారు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. తాపి సిమెంట్ పని, వడ్రంగి, కమ్మరి, కంసాలి, మోచీ, తాళాల మరమ్మతులు చేసేవారు, బీటకమ్మరి, అవుసలి, కుమ్మరి, మేదరి, ఉప్పరి, ఎరుకలి, శిల్పులు, బొమ్మలు చేసేవారు, చాకలి, మంగలి, పూలల్లే వారు, దర్జీ, నేతలు, బెస్తలు తదితర కుల వృత్తుల వారు ఈ పథకానికి అర్హులని వివరించారు. ఆధునిక పద్ధతుల్లో శిక్షణ 5 రోజుల నుంచి ఏడు రోజుల పాటు శిక్షణ అందిస్తారని , శిక్షణ పొందిన వారికి రోజుకు రూ. 500 స్టైఫండ్ అందిస్తారని, కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి శిక్షణ ఇచ్చి గుర్తింపు కార్డు, ధ్రువీకరణ పత్రం, రూ.15వేల విలువ గల టూల్ కిట్ ఇస్తారని తెలిపారు. అలాగే వృత్తిపని కొనసాగించేందుకు వడ్డీ లేని రుణం ఇస్తారన్నారు. అభ్యర్థులు కనీస వయసు 18 సంవత్సరాల నుంచి గరిష్ఠంగా 60 ఏళ్లలోపు ఉండాలన్నారు. గడిచిన ఐదేళ్లలో కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాల రుణ సాయం పొందని వారే అర్హులన్నారు. కుటుంబంలో ఒక్కరికే పథకం వర్తిస్తుందని తెలిపారు. ప్రభుత్వ సర్వీసులో ఉన్న వ్యక్తికి పథకం వర్తించదన్నారు. వృత్తిదారులు %జుూజ% కేంద్రాల్లో ఆధార్ కార్డ్, రేషన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ బుక్ , బ్యాయోమెట్రిక్ ద్వారా ఆన్లైన్ అప్లికేషన్ చేసుకోవాలని తెలిపినారు...

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**చత్రపతి శివాజీ చరిత్ర స్ఫూర్తిదాయకం**

నడిగూడెం ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి): చత్రపతి శివాజీ మహారాజ్ 394 వ జయంతి సందర్భంగా నడిగుడెం మండల కేంద్రములో చత్రపతి శివాజీ మహారాజ్ యూత్ అధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, బైక్ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ ఆవరణ లో చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుల మాలలు వేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో యూత్ అధ్యక్షులు కొల్లోజు శివకృష్ణ గారు మాట్లాడుతూ నడిగుడెం మండల కేంద్రము లో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని చెప్పారు అదే విధంగా చత్రపతి శివాజీ మహారాజ్ భారత దేశం పై మొగలుల ఆక్రమించిన రాజ్యాలను దండ యాత్ర చేసి, గొరిల్లా యుద్ధ నైపుణ్యాలను ప్రపంచానికి చాటి ఈ రోజు 19-02-2024 చత్రపతి శివాజీ మహారాజ్ గారి 394 వ జయంతి సందర్భంగా నడిగుడెం మండల కేంద్రములో చత్రపతి శివాజీ మహారాజ్ యూత్ అధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, బైక్ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ ఆవరణ లో చత్రపతి శివాజీ మహారాజ్ గారి చిత్రపటానికి పుల మాలలు వేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో యూత్ అధ్యక్షులు కొల్లోజు శివకృష్ణ గారు మాట్లాడుతూ నడిగుడెం మండల కేంద్రము లో చత్రపతి శివాజీ మహారాజ్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని చెప్పారు అదే విధంగా చత్రపతి శివాజీ మహారాజ్ భారత దేశం పై మొగలుల ఆక్రమించిన రాజ్యాలను దండ యాత్ర చేసి, గొరిల్లా యుద్ధ నైపుణ్యాలను ప్రపంచానికి చాటి చెప్పిన విధానం, మరియు స్త్రీల ను గౌరవించే విధానం వివరించారు, ఈ కార్యక్రమం లో యూత్ సభ్యులు జీ.శివ, వినోద్, జ్ఞానదీప్ రెడ్డి, నరసింహ, శివకృష్ణ, వీరబాబు, ఉదయ్, ఉపేందర్ మరియు అదే విధంగా మాజీ సర్పంచ్ నూనె నాగన్న గారు, బీజేపీ మండల అధ్యక్షులు దున్న సతీష్ గారు పాల్గొన్నారు. విధానం, మరియు స్త్రీల ను గౌరవించే విధానం వివరించారు, ఈ కార్యక్రమం లో యూత్ సభ్యులు జీ.శివ, వినోద్, జ్ఞానదీప్ రెడ్డి, నరసింహ, శివకృష్ణ, వీరబాబు, ఉదయ్, ఉపేందర్ మరియు మాజీ సర్పంచ్ నూనె నాగన్న , బీజేపీ మండల అధ్యక్షులు దున్న సతీష్ పాల్గొన్నారు....





## వల్లపురంలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

**బిజెపి మండల ఉపాధ్యక్షులు వట్టికూటి పాపయ్య**

నడిగూడెం, ఫిబ్రవరి 19,( ప్రజా జ్యోతి ): వల్లాపురం గ్రామంలోని ఒకటో వార్డులోని త్రాగునీరుకై నిత్యం ప్రజలకు ఇబ్బంది ఎదురవుతున్నందున బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో ఖాళీ బిందెలతోటి నిరసన వ్యక్తం చేస్తూ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు వట్టికూటి పాపయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు త్రాగునీటికై నిత్యం ఇబ్బంది కలుగుతున్నందున తక్షణమే గ్రామ కార్యదర్శి మరియు స్పెషల్ ఆఫీసర్స్ మిషన్ భగీరథ నుండి నీళ్లను లేదా స్థానిక బోర్ల నుండి నీటిని తెప్పించి ప్రజలు ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు నూక పొంగు గురవయ్య స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఎస్సై సత్యనారాయణ గౌడుకు సన్మానం

తిరుమలగిరి ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి): తిరుమలగిరి మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కే.సత్యనారాయణ గౌడ్‌ను సన్మానించిన ఎమ్మార్పీ ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీను మాదిగ ఎమ్మార్పీఎస్ మండల కమిటీ నాయకులు బొడ సోమయ్య,కొండయ్య, కందుకూరి మహేష్, ఇటుకల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## బెల్టు షాపులపై పోలీసుల ఆకస్మిక దాడులు



నాంపల్లి,ఫి బ్రవరి,19 (ప్రజా జ్యోతి):మండల కేంద్రంలో సోమవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ జలంధర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ లచ్చిరెడ్డి కలిసి యుక్తంగా బెల్టు షాపుల మీద ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం పట్టుబడ్డట్లు తెలిపారు. కేసు నమోదు చేసి బైండోవర్ చేసినట్లు తెలిపారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాలలో అక్రమంగా బెల్టు షాప్ లు నిర్వహించడం, నాటు సారా, ప్రభుత్వ నిషేధిత గంజాయి, కొకైన్ వంటి మాదక ద్రవ్య పదార్థాలు అమ్మినా లేదా ఉపయోగించినా చట్ట పరంగా కఠిన చర్యలు తప్పవన్నారు.

# ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం అర్హులైన వృత్తుల వారందరు నమోదు చేసుకోవాలి

**ఈ పథకం మంచి ఉపయోగకరమైనదని కులవృత్తి చేసుకునే వారికి ఎంతగానో ఉపయోగపడుతుంది**

**జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి**



నల్లగొండ పిబ్రవరి 19(ప్రజాజ్యోతి): ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం కింద అర్హులైన వృత్తుల వారందరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి కోరారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్ లో ప్రదాన మంత్రి విశ్వకర్మ పథకం పై జిల్లా పరిశ్రమల శాఖ నిర్వహించిన ఒక రోజు సెమినార్, అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ పథకం మంచి ఉపయోగకరమైనదని, ముఖ్యంగా కులవృత్తి చేసుకునే వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పథకం కింద కేవలం 5 శాతం తక్కువ వడ్డీకి రుణం పొందవచ్చుని, సబ్సిడీ సైతం ఉంటుందని, వివిధ వృత్తులు చేసుకునే వారికి శిక్షణ ఇవ్వడం, మార్కెటింగ్ తో పాటు, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు చక్కగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఇదివరకే కులవృత్తి చేసుకునేవారు వారి వృత్తిలో నిరంతరం కొనసాగడమే కాకుండా వారి నైపుణ్యాలను ఇంకా పెంపొందించుకోవచ్చుని అన్నారు. ఇప్పటివరకు ఈ పథకం కింద జిల్లాలో సుమారు 11,000 మంది నమోదు చేసుకున్నారని, జిల్లా, మండలం, గ్రామీణ స్థాయిలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద యూనిట్లను ఏర్పాటు చేసుకోవచ్చున్నారు. నల్గొండ జిల్లాలో టెక్స్ టైల్ కు మంచి అవకాశం ఉన్నందున దానిపై నేత కార్మికులు దృష్టి సారించవచ్చని అన్నారు. మొదటిసారి లక్ష రూపాయల వరకుఎలాంటి గ్యారెంటీ లేకుండా రుణం పొందవచ్చుని, తీసుకున్న రుణాన్ని సక్రమంగా చెల్లిస్తే తిరిగి ఎక్కువ మొత్తంలో రుణం తీసుకొనే అవకాశం ఉందని, అందువల్ల అర్హులైన వృత్తుల వారందరూ ఈ పథకం కింద నమోదు చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా మహిళ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి నమోదు చేసుకోవాలని చెప్పారు. జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, ఎం ఎస్ ఎం ఈ కో-ఆర్డినేటర్ నవీన్, మెప్మా పీడీ కరుణాకర్, మహిళాశిశు సంక్షేమ అధికారిని కృష్ణవేణి, 18 కులవృత్తుల సంఘాల అధ్యక్షులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



## రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలు



నాగారం ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి: నాగారం మండలంలోని ఫణిగిరి రైస్ మిల్లు సమీపంలో సోమవారం ట్రాలీ ఆటో గుద్దుకొని యువకునికి తీవ్ర గాయాలు కావడం జరిగింది. ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం యువకుడు చిర్రబోయిన నరేష్ తండ్రి పర్వతాలు వయస్సు 32 గ్రామం తిరుమలగిరి మండలం తిరుమలగిరి వాసి తన భార్య భర్త గొడవ కావడంతో తన భార్య నాగారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పంచాయతీ నిమిత్తం నాగారం నుండి తిరుమలగిరి వెళ్లే క్రమంలో ఫణిగిరి రైస్ మిల్ సమీపంలో ట్రాలీ ఆటో గుద్దుకొని తలకు తీవ్ర గాయం కావడంతో చికిత్స నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలించారు. గాయపడిన వ్యక్తి తల్లి మేరకు కేసు నమోదు చేయడం జరిగింది.

## పస్తాల గ్రామ యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షునిగా పోగుల విక్రమ్



నాగారం ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి): నాగారం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్మకంటి సోమన్న ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ నూతన గ్రామశాఖ కమిటీ ఎన్నుకోవడం జరిగింది, ఈ ఎన్నిక పస్తాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బండగొర్ల కుమార స్వామి మరియు ఎంపీటీసి బండగొర్ల నరేష్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టంగూర్ వెంకట్ రెడ్డి, కందే అంజయ్య, బుక్క శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ చిత్తలూరి రమేష్, వడ్లకొండ వెంకన్న, జక్కి యాకస్వామి పస్తాల కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకుల ఆధ్వర్యంలో పస్తాల యూత్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా పోగుల విక్రమ్ ని, అధ్యక్షునిగా మేడే భూషణం, మరియు జటంగి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా బొంగు గణేష్, కార్యదర్శిగా చింతకుంట్ల మహేష్, సహాయ కార్యదర్శిగా బొజ్జ మహేష్, కోశాధికారిగా బొప్పని సతీష్, యూత్ సోషల్ మీడియా కోఆర్డినేటర్గా పులుసు సంతును నియామకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన పోగుల విక్రమ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఐ జలేంధర్ రెడ్డిని కలిసిన పాత్రికేయులు



నాంపల్లి, ఫిబ్రవరి, 19(ప్రజాజ్యోతి): ఇటీవలే నాంపల్లి నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా జలేంధర్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సోమవారం స్థానిక పాత్రికేయులు సీఐ నీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీఐ కి శాలువాతో ఘనంగా సత్కరించారు. సీఐ జలేంధర్ రెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతలకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు గాదేపాక రవీందర్, ఊరుపక్క వెంకటయ్య, పూదరి సైదులు, మంగి మహేష్, కాటిక సైదులు, తదితరులు ఉన్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ 395 జయంతినీ ఘనంగా నిర్వహించడం జరిగింది



రామన్నపేట ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి: రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామంలోహొచత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ఆరే సంఘం ,ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి, ఆరె సంఘం అధ్యక్షులు గద్దె ప్రభాకర్ మాట్లాడుతూ పశ్చిమ భారతదేశనా మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొగలిరేకులు ఎదిరించి తన రాజ్యాన్ని నెలకొల్పాడు, తన జీవితాంతం ప్రజా శ్రేయస్సుకై, ఎన్నో గొప్ప నిర్ణయాలు తీసుకొని అందరివాడు అయ్యాడు,అని వారన్నారు అదేవిధంగా మరాఠా సామ్రాజ్య స్థాపకుడిలో ఛత్రపతి శివాజీ అగ్రకన్యుడు అని వారన్నారు .ఈ కార్యక్రమంలో ఆరె సంఘం అధ్యక్షుడు గద్దె ప్రభాకర్ ,అధ్యక్షులు మోటే రవీందర్, మోటే మారయ్య,కార్యదర్శి మోటే నరేష్, ఉపాధ్యక్షుడు కోనాల మల్లేష్, కోశాధికారి మోటే రాజు, మోటే శీను, కోనాల మాదు, సాపిడి నరసింహా, మోటే శివ, చీమలపాటి సాయి, గద్దె మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ విద్యుత్ డిఇ వెంకటేశ్వర్లు సస్పెన్షన్



మిర్యాలగూడ, ఫిబ్రవరి 19, (ప్రజా జ్యోతి): మిర్యాలగూడ విద్యుత్ (టి ఎస్ పి డి సి ఎల్ )డివిజనల్ ఇంజనీర్ వెంకటేశ్వర్లును సస్పెండ్ చేస్తూ ట్రాన్స్కో సీఎండి సోమవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఇటీవల త్రిపురారం మండలంలో ట్రాన్స్ ఫార్మర్ మరమ్మత్తు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ సరఫరా జరిగి ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. ముందస్తు ఎల్సి తీసుకోవడంలో , వ్యవసాయానికి నిరంతరం విద్యుత్ సరఫరా చేయడంలో నిర్లక్ష్యం వహించినందుకు గాను సస్పెండ్ చేసినట్టు సమాచారం. త్రిపురారం మండల సబ్ స్టేషన్ వద్ద రైతులు రెండు రోజులపాటు విద్యుత్ సరఫరా కోసం పెద్ద ఎత్తున ధర్నా చేయడంతో ఈ విషయం సీఎండి దృష్టికి వెళ్ళిందని,ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి సస్పెండ్ చేసినట్లు తెలుస్తుంది. కాగా నల్గొండ సర్కిల్ సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ కూడా షోకాజు నోటీసులు జారీ చేసినట్టు సమాచారం. అధికారికంగా ఉత్తర్వులు కార్యాలయానికి చేరనప్పటికీ, సస్పెండ్ అయినట్టు ఎలక్ట్రానిక్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. ఈ విషయంపై డిఈ వెంకటేశ్వర్లు ను వివరణ కోరగా తనకు ఎలాంటి ఉత్తర్వులు అందలేదని పేర్కొన్నారు. కింది స్థాయి అధికారులు సిబ్బంది మాత్రం అంత చిన్న తప్పుకు సస్పెండ్ చేయరని బదిలీ అయి ఉండవచ్చని పేర్కొంటున్నారు.

## రక్తదానం మరో ప్రాణాన్ని బ్రతికిస్తుంది.. - ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ, ఫిబ్రవరి 19, ( ప్రజా జ్యోతి ): ఆపదలో ఉన్న రోగుల ప్రాణాలు కాపాడేందుకు రక్తదానం ఎంతగానో ఉపయోగపడుతుందని బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ )అన్నారు.సోమవారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా వేదశ్రీ ఆయుష్మాన్ భవ ఫౌండేషన్ చిలుక విజయ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఏరియా ఆసుపత్రిలో చేపట్టిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అత్యవసర సేవలు అవసరమైన రోగులు ముఖ్యంగా గర్భిణీలు, డయాలసిస్ పేషెంట్లు, రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి రక్తం అవసరం అవుతుందని అలాంటి వారి కోసం ఆదర్శ భావాలతో ప్రతి ఒక్కరూ రక్తదాతలు కావాలన్నారు. శిబిరం ఏర్పాటు చేసిన నిర్వాహకులనుఅభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్ముడబోయిన అర్జున్, చక్రి, దినేష్, కొత్తపల్లి సైదులు, మునీర్, చింటూ, ఇమ్రాన్, జాను, వేణు, మేధా ఫౌండేషన్ సభ్యులు నాగరాజు,మధు,అనిల్, గణేష్తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి నెలలోనే నీళ్ల కోసం రోడ్డెక్కిన ప్రజలు

**బిందెలతో నీటి ట్యాంకర్ పైకి ఎగబడుతున్న జనం**
**ఇప్పుడే ఇట్లుంటే మే నెలలో మా పరిస్థితి ఏమిటీ?**
**మాకు నీటి కొరత తీర్చాలంటూ అధికారులకు విన్నపం**



పాలకవీడు, ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి): పాలకీడు మండలంలో కొన్ని గ్రామాలలో వేసవికి ముందే తాగు నీటి ఎద్దడి మొదలైంది. గ్రామాల్లో తాగు నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కృష్ణా నది పక్కనే ఉన్నా మండలంలోని పలు గ్రామాల్లో నీటి సమస్య నెలకొంది. గత ఏడాది వర్షాలు కురవకపోవడంతో భూగర్భజలాలు అడుగంటాయి. బోర్ల నుంచి నీరు రావడంలేదు. ట్యాంకర్ల ద్వారా నీరందించాల్సిన ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయడంలేదు. దీంతో ప్రజలు రోడ్డెక్కుతున్నారు. ఉన్నతధికారులు గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలన్న ఆ దిశగా అడుగులు ముందుకు పడకపోవడం, అధికారుల మాటలు పేపర్ ప్రకటనలకే పరిమితం కావడంతో గ్రామాల్లో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

గత పది రోజుల నుంచి తాగునీటి కోసం ప్రజలు అల్లాడుతుంటే స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు ఏమాత్రం పట్టించుకోవటం లేదు అని చెరువు తండా, జాన్ పహాడ్ వాసులు వాపోతున్నారు.

గ్రామ పంచాయతీ కార్యదర్శిలకు, ప్రత్యేక అధికారులకు ఈ సమస్య తెలిసినప్పటికీ ఏ మాత్రం పట్టించుకోవట్లేదని ఎవరికి చెప్పాలో తెలియట్లేదని అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అక్కరకు రాని మిషన్ భగీరథ ట్యాక్**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగిరథ పథకం జానపహాడ్, కల్మెట్ తండా చెరువు తండా వాసుల దాహం తీర్చలేకపోతోంది. కృష్ణ తీర ప్రాంతమే అయినా వారి తాగునీటి కష్టాలు తీరడంలేదు. వేలాది రూ.కోట్లను ఖర్చు చేసినా తండా వాసుల తిప్పలు తప్పడంలేదు. రాబోయే రోజుల్లో ఎండలు మరింత ముదిరితే తమ పరిస్థితి ఏంటని గిరిజనలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాల నుంచి తమకు నిధులు రావడంలేదని, అవి వస్తే జనాలకు తాగునీటిని ఎలాగైనా అందిస్తామని ప్రజా ప్రతినిధులు అంటున్నారు. అధికారులు ఇప్పటికీ ప్రభుత్వానికి ప్రపోజల్స్ పంపడంలోనే నిమగ్నమయ్యారు. వారు జనాల సమస్యను తీర్చుతారో, లేదో తెలియడంలేదు.

**అధికారుల పర్యవేక్షనా లోపం**

జనాలు తాగునీటి కోసం రోజూ తిప్పలు పడుతున్నా మండల ఆఫీసర్లకు పట్టించుకోవడంలేదు. కోట్లాది నిధులతో నిర్మించిన పథకం ఉండి కూడా గుక్కెడు నీటి కోసం జానపహాడ్ పలు తండా వాసులు పుట్టెడు కష్టాలు పడుతున్నారు. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ కూడా వారి తాగునీటి అవసరాలు తీర్చలేకపోతోంది. ప్రతీ ఇంటికి 100 లీటర్ల నీటిని ఇస్తున్నామ న్న పాలకుల ప్రకటనలు నీటి రాతలే నని తేలిపోయింది. , మండంలోని జానపహాడ్ కల్మెట్ తండా చెరువు తండా గ్రామ కు తాగునీరు అందడం లేదు. మిషన్ భగీరథ నీరు రాక ఓవర్ హెడ్ ట్యాంకులు, ట్యాపులు నిరుపయోగంగా మిగిలాయి.




## పిల్లల భవిష్యత్తుకై సాయం

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి): మండల పరిధిలోని దోతిగూడెం గ్రామానికి చెందిన బడే నాగరాజు ( 30) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. అతనికి భార్య బాలిక (5) బాలుడు (7) ఉన్నారు. అతని మరణంతో కుటుంబం ఒంటరి పాలైనందున గ్రామంలోని వాట్సాప్ గ్రూప్ ద్వారా పిల్లల భవిష్యత్తు కోసం 55000 రూపాయలను ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో ముద్దం సత్యం యాదవ్ ఆదిములం వెంకటేష్ బడే నరేష్ ముద్దం సత్తయ్య సందీప్ విజయ్ కుమార్ కిరణ్ మందాడి బాను వంశీ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులపై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తా

**మున్సిపల్ చైర్మన్ భార్గవ్**

మిర్యాలగూడ, ఫిబ్రవరి 19, (ప్రజాజ్యోతి): కోదాడ – జడ్చర్ల జాతీయ రహదారి పనులలో భాగంగా మిర్యాలగూడలో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులు అస్తవ్యస్తంగా చేపడుతున్నారంటూ, ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు సోషల్ మీడియా వేదికలుగా ప్రచారం చేపట్టారు. విస్తరణ పనులలో భాగంగా క్రమ పద్ధతిలో కాకుండా ఒకచోట ఒకరకంగా, మరోచోట మరో రకంగా రోడ్డు వెడల్పు, మురికి కాలువల నిర్మాణం చేయ బడుతున్నారని ఆరోపించారు. పట్టణానికి సరఫరా అయ్యే మంచినీటి పైపుల పైనే కరెంటు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ఈ విషయాలపై ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి విచారణ చేపట్టాలని కోరారు.






## విద్యార్థులకు చేరువలో ఎస్‌బిఐ సేవలు

పెన్ పహాడ్ మండలం ఫిబ్రవరి19(ప్రజా జ్యోతి): దేశీయ అతిపెద్ద బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్ బీ ఐ) తన కస్టమర్లకు ఎన్నో రకాల సేవలు అందిస్తుంది. ఇందులో భాగంగా ఐదో తరగతి నుంచి పదవతరగతి వరకు ప్రభుత్వపాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల కొరకు జీరో బ్యాలెన్స్ అకౌంట్ సర్వీస్ పెన్పహాడ్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం చీదెళ్ల ఎస్ బీ ఐ బ్యాంకు మేనేజర్ ఏ.నవీన్ ఆధ్వర్యంలో, ఎంఈఓ నకిరేకంటి రవి సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ ఈ జీరో అకౌంట్ తీసుకోవడం వల్ల విద్యార్థిని విద్యార్థులకు భవిష్యత్తులో చాలా ఉపయోగకరంగా ఉంటుందని స్కాలర్షిప్ మరియు మూడు కిలోమీటర్ల దూరం నుండి వచ్చే విద్యార్థులకు ఇచ్చే ట్రాన్స్పోర్ట్ అలవెన్స్ నేరుగా విద్యార్థుల ఖాతాలోకి పడుతుందని తెలియజేశారు. ఎంఈఓ నకిరేకంటి రవి మాట్లాడుతూ ఇట్టి సదవకాశాన్ని ఐదో తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థిని విద్యార్థులు తమకు ఇట్టి అవకాశం కల్పించినందుకు చీదెళ్ళ ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ నవీన్ కు బ్యాంకు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం జమాల్ షరీఫ్, ఎస్ బీ ఐ కస్టమర్ సర్వీస్ పాయింట్ ఆపరేటర్ పేరూరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం అక్రమ టెండర్ల విషయంలో ఎక్సైజ్ అధికారులకు తప్పుడు వివరాలు చెప్పిన నిర్వాహకులు



రాజాపేట ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి): రాజపేట మండలంలోని చిన్న మేడారం సమ్మక్క సారక్క జాతర సందర్భంగా మద్యం విక్రయం అక్రమంగా టెండర్లు చేపట్టిన నిర్వాహకులు సోమవారం విచారణకు వచ్చిన ఎక్సైజ్ సీఐ దీపికకు తప్పుడు వివరాలను నిర్వాహకులు తెలిపారు. ఇటీవల అనధికారికంగా మద్యం విక్రయం అక్రమ టెండర్లు నిర్వహించి చివరకు ఇద్దరు వ్యక్తులలో ఒకరైన ఎక్కువ పాట పాడిన వ్యక్తికి 45 వేల రూపాయలకు మద్యం విక్రయించేందుకు అనుమతిచ్చారు. ఎక్సైజ్ అధికారులుజోలికి రాకుండా చూసుకుంటామని జాతర నిర్వాహకులు హామీ ఇచ్చారు. అట్టి డబ్బులను సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద నీటి ట్యాంకును నిర్మించుకునేందుకు వెచ్చిస్తామని నిర్వాహకులు మద్యం టెండర్దారులు ఒప్పందం కుదుర్చుకున్నారు. తాము డబ్బులు తీసుకోవడం లేదని ఎలాంటి టెండర్లు వేయలేదని నిర్వాహకులు అధికారులను బుకాయించడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది. అక్రమ మద్యం టెండర్ల విషయంలో విచారణ చేపట్టిన ఆలేరు ఎక్సైజ్ సిఐ దీపిక మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో జాతరకు కొనసాగేందుకు మహిళలు జాతరణలో పాల్గొనేందుకు మద్యం విక్రయించకూడదని ఆదేశాలు చేసినట్లు తెలిపారు. ఒకవేళ మధ్యాహ్నం విక్రయిస్తే సంబంధిత ఆధారాలను తమకు తెలియజేస్తే వెంటనే నిర్వాహకులపై మద్యం విక్రయించిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వేల మంది పాల్గొని జాతరలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయించకూడదని దీపిక హెచ్చరించారు.

## మిర్యాలగూడలో ఈ నెల 24న సంత్ సేవాలాల్ జయంతి

**ఎమ్మెల్యే బిఎల్ఆర్**



మిర్యాలగూడ,ఫిబ్రవరి 19, ( ప్రజా జ్యోతి): గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు మిర్యాలగూడలో ఈ నెల 24న అధికారికంగా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే బిఎల్ఆర్తెలిపారు. సోమవారం స్థానిక రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో బంజారా పెద్దలు, ప్రముఖులతోఆర్డీఓ బి.చెన్నయ్య అధ్యక్షతన సమావేశంనిర్వహించారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సంత్ సేవా లాల్ మహారాజ్ ను గిరిజనుల తోపాటు ఎంతో మంది హైందవులు ఆరాధ్య దైవం గా కొలుస్తారు అన్నారు. సేవాలాల్ జీవితం ఎంతో మందికి ఆదర్శమన్నారు.ఆయన జయంతి వేడుకలు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. మిర్యాలగూడనియోజకవర్గంలో ఈ నెల 24న అధికారికంగా నిర్వహించబోయే జయంతి వేడుకల్లో గిరిజన సోదరులు అధికసంఖ్యలో రాజకీయాలకతీతంగా పాల్గొని ఐక్యతను చాటా లన్నారు.ఈ సమావేశంలో తహసీల్దార్లు, ఎంపిడిఓలు గిరిజన పెద్దలు డిసిసి అధ్యక్షుడు కె.శంకర్ నాయక్, రాష్ట్ర నాయకులు డి. స్కైలాబ్ నాయక్, సిద్ధునాయక్, నూకల వేణుగోపాల్ రెడ్డి,హాతీరాం , అడవిదేవులపల్లి ఎంపిపి బాలాజీనాయక్, ధనావత్ చిట్టిబాబునాయక్, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోతు దశరధనాయక్, బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు బి.రతన్ సింగ్, టీడీపి జిల్లా ఉపాధ్యక్షుడు మాన్యానాయక్, సిపిఐ నాయకులు డి. లింగానాయక్,నాగునాయక్, అశోక్ నాయక్, శీనునాయక్, పాండునాయక్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## యాదాద్రి మేడారం చల్లూరు తల్లులను దర్శించుకున్న ప్రముఖులు



రాజపేట ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి): రాజపేట మండలంలోని యాదాద్రి మేడారం చల్లూరు సమ్మక్క సారలమ్మ జాతర అమ్మవార్లను సోమవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. గోశాల ఇన్చార్జి అగర్వాల్, యాదగిరిగుట్ట రూరల్ సీఐ వేణుగోపాల్, రాజపేట ఎస్సై సుధాకర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్లు చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, గొల్లపల్లి రామ్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ కుమార్, మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం మండల అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య, పల్లె నర్సింలు, జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమ్మక్క సారక్క గద్దెల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు వారిని గౌరవంగా సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు.



# శివాజీ మహారాజ్ విగ్రహఆవిష్కరణలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల

రాజాపేట, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి,): రాజపేట మండలంలోని పాముకుంట గ్రామంలో సోమవారం శివాజీ మహరాజ్ జయంతి సందర్భంగా శివాజీ మహరాజ్ విగ్రహవిష్కరణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ పౌరుషానికి ఆత్మాభిమానానికి, ప్రతీక శివాజీ మహరాజ్ అన్నారు. భారత మాత ముద్దుబిడ్డ శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో హిందుబంధువులు, ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వీర సోమేశ్వర స్వామి పున: ప్రాణ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



రాజపేట, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి): రాజపేట మండలంలోని బేగం పేట గ్రామంలో ఆదివారం శ్రీ వీర సోమేశ్వర స్వామి పున: ప్రాణ ప్రతిష్ట మహోత్సవంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారుఈ సందర్భంగా గ్రామస్తులు బీర్ల ఐలయ్య కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో,ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గ్రామంలో ఆధ్యాత్మిక భావం పెంపొందించుకోవాలని బేగం పేట గ్రామ ప్రజలు, తెలంగాణ ప్రజలందరూ, సుఖ సంతోషాలతో ఉండాలని శివయ్యను ని కోరుకున్నారు.

# సమస్య చెప్పినా పట్టించుకోని కార్మికులు

## సాధారణ ప్రజలకు స్పందించనీ మున్సిపల్ కార్మికులు





కోదాడ రూరల్ ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి) : కోదాడ రంగా థియేటర్ సమీపంలో సొసైటీ బ్యాంక్ ఉన్నటువంటి 32 వ వార్డ్ లో పరిసర ప్రాంతాల్లో చుట్టూ పక్కల మురుగు కాల్వలు బ్లాక్ అయినాయి. దీనివల్ల మురుగునీరు రోడ్లపై వాన నీరులా పారుతూ ఉన్నాయి.దాని గురించి స్థానిక మునిసిపాలిటి పని చేస్తున్న వ్యక్తులకి చెప్తే రోజులు పొడిగిస్తున్నారు కానీ ఫలితం లేకుండా పోయింది.గత వారం రోజులుగా తీసిన కుప్పలను కూడా ఎత్తని పరిస్థితి ఏర్పడింది. రోడ్లపై ఈ మురుగు నీరు వచ్చే దారిలో మురుగు వాసన, ఆ దారి గుండా వెళ్లే ప్రయాణికులకి చాలా అసౌర్యంగాఉంటుందని,అదేగాక ఈ ఏరియాలో దాదాపుగా దుకాణాలు ఉండటం వల్ల వినియోగదాం ంలకు, వారికి స్థానికంగా ఉన్నవారికి ఇది ఒక ప్రధాన సమస్య గా మారి ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్య వల్ల రాత్రి అయితే దోమలు పెరిగిపోతూ, మురుగు వాసన వస్తూ, ప్రజలు అనారోగ్యపాలు అవుతున్నారు. అసలే వస్తున్న కాలం ఎండాకాలం అసలే దోమలు బెడద ఎక్కువ అయ్యి,హాస్పిటల్ చుట్టూ తిరుగుతూ ఉన్నారు, ఇదే ఇలానే కొనసాగితే వైరల్ ఫీవర్ లు ప్రజలు ఇబ్బందీ పడతారని ఇకనైనా మునిసిపాలిటీ కమిషనర్ ఈ సమస్య గురించి సమాచారాన్ని తెలుసుకుని స్పందించాలని స్థానిక ప్రజానీకం కోరుతున్నారు.

# ప్రతి విద్యార్థి ఆటల కోసం కొంత సమయాన్ని కేటాయించాలి

## ఎస్పీ రాహుల్ హెగ్డే





గరిడేపల్లి ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి): ప్రతి విద్యార్థి చదువు తో పాటు ఆటలకు కూడా కొంత సమయాన్ని కేటాయించాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో అరవింద ధ్యాన మందిరం ఉత్సవాలలో భాగంగా ఆల్ ఇండియా మహిళా కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మారుమూల గ్రామంలో ఆల్ ఇండియా మహిళా కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్న అరవింద మాత ఉత్సవ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ సుందరి నాగేశ్వర్ రావు ని అభినందించారు. ఈ పోటీలలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు నుంచి ఎంపిక చేసిన కబడ్డీ జట్లు పాల్గొనడం అభినందనీయం అని అన్నారు. క్రీడా పోటీలు నిర్వహించే వారిని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని, గ్రామాల్లోని విద్యార్థులకు క్రీడల పై ఆసక్తి పెరిగేలా ఆటల పోటీలు నిర్వహించాలని అన్నారు.దేశంలోని ప్రధాన క్రీడాకారుల్లో ఎక్కువ మంది క్రీడా కారులు గ్రామీణ ప్రాంతం నుంచే వచ్చారని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన విద్యార్థులు వుంటారని, అలాంటి వారిని గుర్తించేందుకు ఇటువంటి ఆటల పోటీలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. క్రీడలు జాతీయ సమైక్యత కు చిహ్నాలు అని అన్నారు. కాగా ఈ పోటీలలో హర్యానా, గురుకుల, హర్యానా పాణిపట్, గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి క్రీడా కారులు ఈ పోటీలలో పాల్గొంటున్నట్లు నిర్వాహకులు సుందరి నాగేశ్వర్ రావు, భోలోక రావు తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక ఎంపీటీసీ మేకల స్రవంతి శోభన్ బాబు, హుజుర్ నగర్ సిఐ చరమంద రాజు, గరిడేపల్లి ఎస్ ఐ ఈటె సైదులు, పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో స్వపరిపాలన దినోత్సవం

రామన్నపేట ఫిబ్రవరిహ్రాప్రజా జ్యోతి.: మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లోహాస్వపరిపాలన దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యాయిని, ఉపాద్యాయులుగా వివిధ పాత్రలు పోషించి తమ ప్రతిభాపాటవాలను, బోధనా నైపుణ్యాలను ప్రదర్శించి అందరిని ఆకట్టుకున్నారు. ప్రజాప్రతినిధులుగా మణి చరణ్, ప్రణయ్, గణేష్, శివారెడ్డి, లిఖిత, మత్స్యగిరి, కిరణ్, అభినవ్, అధికారులు గా హంసిక, ఐశ్వర్య, మత్స్యగిరి, పరుశరాం, క్రిష్ణవేణి తదితరులు తమ పాత్రలు పోషించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఉత్తమ నైపుణ్యం ప్రదర్శించిన విద్యార్థులను పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ జె. మణి అభినందించి, వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రషీద్, మురళి, నరేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు






# గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం

## ఎస్పీ రాహుల్ హెగ్డే

గరిడేపల్లి ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి): గంజాయి అక్రమ రవాణా పై ఉక్కు ప్రత్యేక నిఘా పెట్టామని సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. సోమవారం రాత్రి సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పోలీస్ స్టేషన్ లో ఆయన విలేకర్ల తో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు ఆంధ్ర సరిహద్దు ప్రాంతం కావడంతో గంజాయి అక్రమ రవాణా జరిగే అవకాశాలు ఏర్పాడ్డాయని, దానిని అరికట్టెందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నిఘా పెంచడం, గంజాయి అక్రమ రవాణా చేసిన వారి పై కేసులు నమోదు చేస్తుండడం తో గంజాయి అక్రమ రవాణా తగ్గిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ సమస్యలను గుర్తించి ట్రాఫిక్ నియంత్రణ కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. మండల కేంద్రాల్లో చిన్న గ్రామాల నుంచి ఇటీవల హైవే లు పెరిగాయని, రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోగోట్టుకుంటున్నట్లు తెలిపారు. హైవే ల ప్రక్కన ఫ్లాట్ ఫార్మ్ ల పై ఎలాంటి నిర్మాణాలు లేకుండా ప్రజలు, వ్యాపారస్థులు సహకరించాలని అన్నారు. ఆర్టీసీ బస్టాండ్ లు ఉండి అక్కడ బస్సులు నిలిపే అవకాశం ఉంటే అలాంటి బస్టాండ్ లను గుర్తించి బస్ లు బస్ స్టాండ్ లలోనే ఆపే విధంగా చర్యలు తీకుంటామన్నారు. ఈ సమావేశంలో హుజుర్ నగర్ సిఐ చరమంద రాజు,ఎస్ఐ ఈటె సైదులు,రవీందర్ నాయక్, ఏఎస్ఐ రాములు నాయక్, స్టేషన్ రైటర్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రెండవ ఏ.ఎన్.ఎంలను రెగ్యులర్ చేయాలి

**ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాస్ రావు**

కోదాడ టౌన్ ఫిబ్రవరి 19 ప్రజా జ్యోతి: రెండవ ఏ.ఎన్.ఎంలను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు .సోమవారం కోదాడ సిపిఐ కార్యాలయంలో రెండో ఏఎన్ఎం జిల్లా కమిటీ సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. రెండవ ఎఎన్,ఎమ్‌లతో ప్రభుత్వం వెట్టిచాకిరి చేపిస్తుందన్నారు.చాలీచాలని జీతాలతో ఆకుటుంబాలు సతమత మవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. వారిని రెగ్యులర్ చేసే పరిస్థితి నాటి ప్రభుత్వానికి కాని నేటి ప్రభుత్వానికి లేదని విమర్శించారు. రెండవ ఏఎన్.ఎమ్ లకు ఇన్సూరెన్స్ పిఎఫ్ ,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రెండవ ఏ.ఎన్. ఎమ్ లను తక్షణమే రెగ్యులర్ చేయకపోతే సమరశీల పోరాటాలకు సన్నద్ధం అవుతామని



హెచ్చరించారు. ఈ సమావేశంలో రెండవ ఏఎన్ఎం నాయకురాలు ,గోపమ్మ,రాధా మమత ,జయప్రద, గీత, నిరజుమాదేవి, కవిత, పద్మ, శైలజ, రజియా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం 21వ వార్షికోత్సవం

కోదాడ టౌన్ ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి)కోదాడ పట్టణంలో హుజూర్నగర్ రోడ్డు ఫ్లైఓవర్ సమీపంలో గల ప్రసిద్ధిగాంచిన అయ్యప్ప స్వామి దేవాలయం 21వ వార్షికోత్సవాన్ని గుడి కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ఉదయాన్నే అభిషేకాలు వివిధ రకాల పూలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శబరిమలైలో జరిగే విధంగా స్వామి ఉత్సవ విగ్రహాన్ని



ఊరేగింపుగా రామ్మూర్తి నగర్ లో గల బావి వద్ద స్నానాలు చేయించి ఆరట్టు ఉత్సవం ను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా విఘ్నేశ్వరునికి, సుబ్రహ్మణ్యస్వామికి, మాలిక పురత్తర మాత, అయ్యప్ప స్వామికి అష్టాదశ కలశాభిషేకం వేద పండితులచే ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి గుడి నుండి ఊరేగింపుగా బయలుదేరి రంగా థియేటర్ చౌరస్తా వద్ద కోలాట నృత్యాలతో సందడి చేసి వేమూరి ఫంక్షన్ హాల్ దగ్గర ఉన్నటువంటి బావి దగ్గర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదానంతరం గుడి ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వార్షికోత్సవంలో అన్నదాతలుగా కందిబండ మోహన్ రావు, రావెళ్ల కృష్ణారావు, పెరుగు, పూలు దాతలుగా అమృత రెడ్డి, గడ్డం వెంకట సూర్య రెడ్డి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన కార్యదర్శి చెల్లా రామ్మూర్తి ,కొక్కు లక్ష్మీనారాయణ, దంతాల నాగయ్య, కోట రాము, నర్సింహారావు, సురభి నరసయ్య, ఈదులావురం శ్రీనివాసరావు, పైడిమర్రి వెంకటనారాయణ, ఓరుగంటి శ్రీనివాసరావు, గజ్జి సోమేశ్వరరావు, సత్తు నాగేశ్వరరావు , శివప్రసాద్ గురుస్వామి,సత్యం గురుస్వామి, రామనాథం గురుస్వామి, ఆలయ అర్చకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బైక్ డ్రైవింగ్ నిర్లక్ష్యంతో ఘోర రోడ్డు ప్రమాదం

**ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కోరె మహేష్ మృతి**



నాంపల్లి,ఫిబ్రవరి,19(ప్రజా జ్యోతి): బైక్ డ్రైవింగ్ నిర్లక్ష్యంతో ఎదురెదురుగా వస్తున్న ఇద్దరు వ్యక్తుల రెండు బైకులు ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన నాంపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. సోమవారం స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెద్దాపురం గ్రామానికి చెందిన కోరె యాదమ్మ భర్త బిక్షమయ్య ద్వితీయ కుమారుడు కోరె మహేష్(25)ఆదివారం మండలంలోని పసునూరు గ్రామానికి వెళ్లి వచ్చిన తర్వాత సాయంత్రం సమయంలో నాంపల్లి వైపు వస్తుండగా పెద్దాపురం గ్రామ శివారులోనిఫ్లైస్ మిల్ సమీపంలోకి చేరుకోగానే ఎదురుగా నాంపల్లి వైపు నుండి పెద్దాపురం వైపుహొవస్తున్న మండలంలోని పసునూరు గ్రామానికి చెందిన చింతకాయల శంకర్ అనే వ్యక్తి ర్యాష్ గా,నిర్లక్ష్యంగా బైక్ డ్రైవ్ చేసుకుంటూ రావడంతో మహేష్ బైక్ ను బలంగా ఢీకొట్టడంతో మహేష్ చెవులు, ముక్కుల నుండి రక్తం కారి అపస్మారక స్థితిలోకి వెళ్లడం జరిగింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న మహేష్ కుటుంబ సభ్యులు వెంటనేహొ నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఐకాన్ ఆసుపత్రికి తరలించడంతో అక్కడ వైద్యులు హైదరాబాద్ తీసుకువెళ్లాలని సూచించడంతోహొఅటునుండి హైదరాబాదులోని సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లగా సోమవారం మహేష్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కుటుంబీకులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతుడు మహేష్ తల్లి కోరె యాదమ్మ ఫిర్యాదు మేరకుహొకేసు నమోదు చేసుకుని మృతదేహానికిహొపోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.కేసు దర్యాప్తు చేస్తున్నట్లు నాంపల్లి ఎస్ఐ బి.లచ్చిరెడ్డి తెలిపారు. ఎదురెదురుగా బైక్ ఢీ కొట్టిన ఘటనలో పసునూరు గ్రామానికి చెందిన చింతకాయల శంకర్ చెయ్యి విరిగి కాలుకు తీవ్రమైన గాయాలైనట్లు, కుటుంబీకులు తెలిపారు.



# నాసిరకంగా సీసీ రోడ్ల నిర్మాణం

నిడమనూరు,ఫిబ్రవరి19(ప్రజాజ్యోతి):మండలంలోని శాఖాపురం ప్రధానరహదారిలో ఇటీవల నిర్మించిన సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించకపోవడంతో రోడ్డు మూన్నాళ్ల ముచ్చటగా మారింది. అధికారుల పర్యవేక్షణ లోపించడంతో కాంట్రాక్టర్ రోడ్డును నాసిరకంగా నిర్మించారు. నిర్ణీత మోతాదులో సిమెంట్ కలపకపోవడంతో రోడ్డుపై కంకర, ఇసుక తేలింది. రోడ్డుపై అక్కడక్కడ గుంతలు ఏర్పడ్డాయి. రోడ్డంతా కంకర పరిచినట్లు ఉండటంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడు తున్నారు. అధికారులు స్పందించి కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# ఆటోలో పరిమితికి మించి ప్రయాణం

నిడమనూరు, ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే కఠిన చర్యలు'. ఆటోలు, ఇతర వాహనాల రిజిస్ట్రేషన్ సందర్భంగా రవాణా శాఖ అధికారులు విధించే నిబంధనలు ఇవే. కానీ ఇవి రాతలకు మాత్రమే. ప్రైవేటు వాహనదారులు లాభాపేక్షతో ఇష్టారాజ్యంగా ప్రయాణికులను ఎక్కిస్తుంటారు. పరిమితికి మించి ప్రయాణికులతో పాటు మితిమీరిన వేగం.. ఇలా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని నిడమనూరు , అనుముల, త్రిపురారం,పెద్దవూర , తిరుమలగిరి(సాగర్) గుర్రంపోడ్ మండలాల్లోని వివిధ ప్రాంతాల ప్రజలు, కూలీలు నిత్యం ప్రయాణం చేస్తుంటారు. నాగార్జునసాగర్ పరిసర ప్రాంతాల నుంచి మిరప కూలీలు ఆంధ్ర ప్రాంతం వైపు కూలిపని కోసం ప్రయాణం చేస్తుంటారు. తెలంగాణ, ఆంధ్ర సరిహద్దు పోస్ట్ చెక్ ఉన్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది.ప్రమాదమని తెలిసినప్పటికీ కిక్కిరిసిన ఆటోలలోనే ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. బతుకు దెరువు కోసం నిడమనూరు , అనుముల, త్రిపురారం,పెద్దవూర ,తిరుమలగిరి(సాగర్) ,గుర్రంపోడ్, మండలంలోని తండాలు గ్రామీణ ప్రాంతాల నుంచి నిత్యం మిరప కూలీలు ఆంధ్ర ప్రాంతాలకు ఎంతో మంది కూలీలు ఆశ్రయిస్తున్నారు. ప్రైవేటు వాహనదారులు నిబంధనలకు



నీళ్లొదిలి పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని వాహనాలను నడుపుతున్నారు. ఫలితంగా అనేక ప్రమాదాలు జరిగాయి.. జరుగుతూనే ఉన్నాయి. ఈ కారణంగా ఎంతో మంది వికలాంగులైయ్యారు. మరికొందరు ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. కూలికి వెళ్లిన వ్యక్తులు క్షేమంగా ఇంటికి చేరే వరకు ఆయా కుటుంబాల్లో ఆందోళనే కష్టజీవుల ప్రాణాలతో చెలగాటమాడే వారిపై చర్యలు తీసుకునేవారు కరువవడంతో ఆటోవాళ్లదే ఇష్టారాజ్యంగా మారింది. తక్కువ సమయంలో ఎక్కువ సంపాదించాలనే ఉద్దేశంతో



ఆటో డ్రైవర్లు పరిమితికి మించిన ప్రయాణికులతో మితిమీరిన వేగంతో తీసుకెళుతున్నారు. నిత్యం వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో, రహదారులపై మలుపుల్లో బోర్ల పడటం, ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించబోయి ప్రమాదాలు జరగడం, అక్కడికక్కడే సర్దుబాటు చేసుకుని వెళుతుండటం సర్వసాధారణమైంది

అంతేకాక ఆటోలకు సరైన పత్రాలు లేకపోవడం, డ్రైవర్లకు లైసెన్సులు లేకపోవడంతో ప్రమాదాలకు గురైన వారికి బీమా కూడా అందటం లేదు. దీనికి తోడు కొంతమంది డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. మరికొంత మంది చిన్నవయస్సులోనే అవగాహన లేకుండా తెలిసీ, తెలియని డ్రైవింగ్ చేస్తూ, మితిమీరిన వేగంతో వాహనాలను నడుపుతూ నియంత్రించలేక ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా వాహనాల రాకపోకలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**ఆటోలో పరిమితికి మించి ఎక్కిస్తున్నారు..**

**మంగు నాయక్, మార్లగడ్డ తండా**

చిన్న ఆటోలో నలుగురు, పెద్ద ఆటోలలో ఏడుగురు ఎక్కాల్సి ఉన్నా డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తున్నారని మంగు నాయక్ ఆరోపించారు. సరుకు రవాణాకు ఉపయోగించాల్సిన ఆటోలలో 25 నుంచి 30 మంది కూలీలను ఎక్కిస్తూ ప్రమాదాలకు గురి చేస్తున్నారు. త్వరగా గమ్యం చేరాలనే ఉద్దేశంతో మితిమీరిన వేగంతో ప్రయాణించి ప్రమాదాలకు కారణమవుతున్నారు. ప్రయాణికులు ఇంటికి క్షేమంగా చేరే పరిస్థితి కనిపించడం లేదు.